Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక
సంపుటి : 4 సంచిక : 176
పేజీలు - 8 వెల - రూ 5 : 00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

మంగళవారం 20, ఫిబ్రవరి-2024

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## గృహజ్యోతి అమలుకు సిద్ధమతున్న మార్గదర్శకాలు




2లో..

## ఈడీని మూసేస్తే బీజేపీ ఖాళీ అవుతుంది

- చాలామంది సొంత పార్టీలు పెట్టుకుంటారు
- ఆప్ అధినేత, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్



న్యూఢిల్లీ,ఫిబ్రవరి19 : ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ)ని మూసేస్తే సగం మంది బీజేపీ నేతలు ఆ పార్టీకి రాజీనామా చేస్తారని ఆప్ అధినేత, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌ను మూసివేసి, మనీలాండరింగ్ నిరోధక చట్టంలోని సెక్షన్ 45ను రద్దు చేస్తే సగం మంది రాజకీయ నాయకులు బీజేపీని వీడుతారని చెప్పారు. శివరాజ్ సింగ్ చౌహాన్, వసుంధర మిగతా 3లో..

## గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదల

### 563 పోస్టులతో కొత్త నోటిఫికేషన్

హైదరాబాద్,ఫిబ్రవరి19 : తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్-1 నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. 563 పోస్టులతో గ్రూప్-1 కొత్త నోటిఫికేషన్‌ను ప్రకటించింది. ఈ నెల 23 నుంచి మార్చి 14 వరకు దరఖాస్తుల స్వీకరించనున్నట్లు టీఎస్పీఎస్సీ పేర్కొంది. గతంలో 503 పోస్టులతో ఇచ్చిన నోటిఫికేషన్‌ను రద్దు చేస్తూ వెబ్‌నోట్ విడుదల చేసిన గంటల వ్యవధిలో కొత్త నోటిఫికేషన్‌ను ప్రకటించింది. మే లేదా జూన్‌లో ప్రిలిమినరీ పరీక్ష.. సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో మెయిన్ పరీక్ష నిర్వహించనున్నట్లు టీఎస్పీఎస్సీ వెల్లడించింది. ఇక అభ్యర్థుల వయోపరిమితిని తెలంగాణ ప్రభుత్వం 44ఏళ్ల నుంచి 46 ఏళ్లకు పెంచిన సంగతి తెలిసిందే. మిగతా 3లో..

# బీజేపీ పొత్తుపై ఊహాగానాలు!!

- త్వరలో ఢిల్లీకి మాజీ సీఎం కేసీఆర్!
- తాజా రాజకీయాలపై సర్వత్రా ఉత్కంఠ



హైదరాబాద్,ఫిబ్రవరి19 : తెలంగాణ పాలిటిక్స్‌లో బ్రేకింగ్ న్యూస్ ఇది. త్వరలో ఢిల్లీకి వెళ్లనున్నారు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత తొలిసారి ఢిల్లీకి వెళుతున్నారు కేసీఆర్. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పొత్తుపై ఊహాగానాలు వస్తున్నాయి. ఢిల్లీలో కేసీఆర్ ఎవరెవరిని కలుస్తారన్న దానిపై ఉత్కంఠ నడస్తోంది. తాజా రాజకీయాల నేపథ్యంలో కేసీఆర్ ఢిల్లీ పర్యటనకు వెళ్తుండటంతో ప్రాధాన్యత సంతరించుకుంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి నుంచి ఇప్పుడిప్పుడే బయటికొస్తున్న బీఆర్ఎస్.. లోక్‌సభ ఎన్నికల కోసం ఆచితూచి అడుగులు వేస్తోంది. ఇప్పటికే సిట్టింగ్ ఎంపీ వెంకటేష్ నేత పార్టీని వీడారు. అయినా సరే.. కార్ ఓవర్‌లోడ్ అయింది కాబట్టి వెళ్లే వాళ్లను ఆపబోం అంటూ స్టేట్‌మెంట్ ఇచ్చింది బీఆర్ఎస్. వచ్చే లోక్‌సభ ఎన్నికలు బీఆర్ఎస్‌కు చాలా ప్రెస్టేజియస్. కచ్చితంగా గెలవాలి, నిలవాలి. అందుకే, గెలుపు గుర్రాలకే టికెట్లు ఇవ్వాలనుకుంటోంది బీఆర్ఎస్ అధిష్టానం. ఇందుకోసం కొత్తవాళ్లకి టికెట్లు ఇచ్చే ఆలోచన చేస్తున్నట్టు తెలుస్తోంది. లేదా.. సీనియర్లకు లోక్‌సభ బాధ్యతలు అప్పగిస్తే ఎలా ఉంటుందన్న దానిపైనా ఆలోచిస్తోంది. తుంటి ఆపరేషన్ తరువాత కేసీఆర్ కూడా లైన్‌లోకి వచ్చేశారు. నల్లగొండ సభ సూపర్ సక్సెస్ అయిందనే ఉత్సాహంతో ఉంది ఆ పార్టీ. ఓవైపు కేటీఆర్, హరీష్‌రావు నియోజకవర్గాలను చుట్టేస్తున్న వేళ, అసెంబ్లీలో ఈ ఇద్దరూ ప్రభుత్వానికి ధీటుగా సమాధానాలు చెబుతున్న వేళ.. కేసీఆర్ కూడా ఎంట్రీ ఇచ్చారు. ముఖ్యంగా లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ సెంటిమెంట్‌ను రగిల్చే వ్యూహాన్ని అనుసరిస్తున్నారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇందులో భాగంగానే తెలంగాణ బాపు అంటూ కేసీఆర్‌ను ఫోకస్ చేస్తున్నారంటూ ఓ ఉదాహరణ చూపిస్తున్నారు. మొన్న కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ బాపు అనే స్లోగన్ ఒకటి హైలెట్ అయింది. ఈ ఐదేళ్ల పాటు పార్టీని మిగతా 3లో..

## డీఎంకే పార్టీతో కమల్ హాసన్ పొత్తు

- రెండు రోజుల్లో పొత్తుపై ప్రకటన వెలువడుతుందన్న కమల్



తమిళనాడు,ఫిబ్రవరి19 : లోక్‌సభ ఎన్నికల్లో తమిళనాడులో సరికొత్త పొత్తు పొడవబోతోంది. అధికార డీఎంకే పార్టీతో కమల్ హాసన్‌కి చెందిన 'మక్కల్ నీది మయ్యం' పొత్తు పెట్టుకోబోతున్నట్లు తెలుస్తోంది. రెండు రోజుల్లో పొత్తుపై ప్రకటన వెలువడుతుందని సోమవారం కమల్ హాసన్ తెలిపారు. చెన్నై ఎయిర్‌పోర్టులో విలేకరులతో మాట్లాడుతూ.. మిగతా 3లో..

## ఇందిరమ్మ రాజ్యంలో తెలంగాణ బిడ్డలకు అన్యాయం

- సోనియా, ఖర్గేలకు కవిత లేఖ



# తమిళనాడులో కొత్త పార్టీల హవా

- పార్టీ బలోపేతానికి హీరో విజయ్ కీలక సమావేశం
- పార్టీ దీర్ఘకాలం మనుగడ కొనసాగేలా కార్యాచరణ



చెన్నై,ఫిబ్రవరి19 : తమిళనాడులో కొత్త పార్టీల పర్వం కొసాగుతోంది. మాస్ హీరోగా పేరున్న తమిళ హీరో విజయ్ కొత్త పార్టీని ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ ముఖ్య సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఎన్నో ఏళ్లుగా రాజకీయాల్లోకి రావాలని తన అభిమానులు కోరినప్పటికీ లేటుగా వచ్చినా లేటెస్టుగా వస్తా అన్న ఫార్ములాతో దూసుకెళు్న్నారు. పార్టీ దీర్ఘకాలం మనుగడ కొనసాగేలా, పూర్తి స్థాయిలో బలం చేకూర్చుకునేందుకు కొన్ని కీలక నిర్ణయాలను తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రతి ఎన్నికలకు ముందు కొత్త ఓటర్లు సభ్యత్వం తీసుకుంటారని, వారిని లక్ష్యంగా చేసుకొని ముందుకు సాగాలని నిర్ణయించారు. అలాగే మహిళలకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. దీంతో పాటు జిల్లాల వ్యాప్తంగా పార్టీ క్యాడర్ పై దృష్టి సారించాలని ముఖ్య సభ్యులకు సూచించారు. జిల్లాల వారిగా నమోదైన కొత్త ఓటర్ల జాబితాపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. విజయ్ పార్టీ సమావేశంలో కీలక నిర్ణయాలు. బూత్ లెవెల్ కమిటీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పార్టీలో ఏ విషయంలోనైనా అధ్యక్షుడి నిర్ణయమే ఫైనల్ అనేలా ముందుకు సాగాలన్నారు. 2026 ఎన్నికలే టార్గెట్‌గా మిగతా 3లో..

# రైతుసంఘాలకు కేంద్రం పలు ప్రతిపాదనలు

- త్వరలో నిర్ణయం తీసుకుంటామన్న రైతుసంఘాల నేతలు
- రైతుసంఘాలతో నాలుగో దఫా కేంద్రం చర్చలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి19 : తమ డిమాండ్ల సాధనకై రైతులు.. ఢిల్లీ చలో పేరిట చేపట్టిన ఆందోళనలు ఉద్రిక్తతలకు దారితీసిన విషయం తెలిసిందే. రైతు సంఘాలతో కేంద్రం జరిపిన చర్చలు మూడుసార్లు విఫలమవ్వగా.. నాలుగో దఫా చర్చలో కేంద్రం రైతుసంఘాలకు కొన్ని ప్రతిపాదనలు పెట్టింది. ఆదివారం రాత్రి 8.15 గంటలకు ప్రారంభమైన ఈ భేటీ.. సోమవారం తెల్లవారుజామున 1 గంట వరకూ కొనసాగింది. ప్రభుత్వం తరపున వ్యవసాయ శాఖ మంత్రి అర్జున్ ముండా, వాణిజ్య మంత్రి పీయూష్ గోయెల్, హెూం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్, పంజాబ్ సీఎం భగవంత్ మాన్ రైతు నేతలతో చర్చలు జరిపారు. సమావేశం అనంతరం.. మంత్రి పీయూష్ గోయెల్ మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. రైతు సంఘాలతో రైతుల డిమాండ్లపై చర్చించామని, రైతులతో ఒప్పందం చేసుకున్న అనంతరం ఐదేళ్లపాటు పప్పుధాన్యాలు, మొక్కజొన్న, పత్తి పంటలను ప్రభుత్వ ఏజెన్సీలు కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తాయని తమ బృందం రైతు సంఘాలకు ప్రతిపాదించినట్లు తెలిపారు. ముఖ్యంగా కందులు, మినుములు, మైసూర్ పప్పు, మొక్కజొన్న పండించే సాగుదారులతో ఎన్సీసీఎఫ్, ఎన్ఏఎఫ్ఈడీ వంటి సహకార సంఘాలు ఒప్పందాలు చేసుకుంటాయని, కొనుగోలు చేసేటపుడు వాటి పరిమాణంపై ఎలాంటి పరిమితి ఉండదని పేర్కొన్నారు. అందుకోసం ప్రత్యేకంగా ఒక పోర్టల్ ను కూడా ప్రారంభిస్తామని మంత్రి పీయూష్ గోయల్ వెల్లడించారు.రైతు సంఘాలకు తాము చేసిన ప్రతిపాదనలతో పంజాబ్ లో రైతుల వ్యవసాయానికి రక్షణ ఉంటుందన్నారు. అలాగే భూగర్భజలాలు మెరుగయ్యి.. సాగుభూములు నిస్సారంగా మారకుండా ఉంటాయన్నారు. మరోవైపు ప్రభుత్వం చేసిన ప్రతిపాదనలపై రైతు నేత శర్వాన్ సింగ్ పంథేర్ స్పందించారు. ప్రభుత్వ ప్రతిపాదనల గురించి సోమ, మంగళవారాల్లో తాము మిగతా 3లో..



## మూసీ క్లీనింగ్ ప్రక్రియ త్వరగా పూర్తిచేయాలి

- మూసీ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలి
- అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచన
- హెచ్ఎండీఏ అధికారులతో సీఎం సమీక్ష



హైదరాబాద్,ఫిబ్రవరి19 మూసీ నదీ పరివాహక అభి వృద్ధిపై నానక్‌రామ్ గూడ హెచ్ఎండీఏ కార్యాలయంలో అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష మిగతా 3లో..


## మూడో సారి మోదీ మళ్ళీ ప్రధాని కాబోతున్నారు



- ఎన్నికల ముందే కాంగ్రెస్ కాడ ఎత్తేసింది
- బీజేపీ ఎంపీ, డాక్టర్ లక్ష్మణ్ ఆశాభావం

హైదరాబాద్-ఫిబ్రవరి 19
ఎన్నికల ముందే కాంగ్రెస్ కాడ ఎత్తేసిందని, మూడో సారి మోదీ మళ్ళీ ప్రధాని కాబోతున్నారని బీజేపీ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. బీజేపీ కన్వెన్షన్ లో దేశ వ్యాప్తంగా ప్రతినిధులు పాల్గొన్నారన్నారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బీజేపీ అగ్ర నాయకత్వం దిశానిర్దేశం చేశారన్నారు. రానున్న వంద రోజుల్లో బీజేపీ కార్యాచరణను స్పష్టం చేశారన్నారు. బీజేపీ 370 స్థానాలు రానున్న ఎన్నికల్లో గెలవనుందన్నారు. ఎన్డీయే తో కలిపి 400 సీట్లకు పైగా గెలవటం ఖాయమన్నారు. ఎన్నికల ముందే కాంగ్రెస్ కాడ ఎత్తేసిందన్నారు. మూడో సారి మోదీ మళ్ళీ ప్రధాని కాబోతున్నారన్నారు. రానున్న లోక్ సభ మిగతా 3లో..

## ప్రజానాడి



# తెలంగాణలో అంతర్జాతీయ సంస్థ భారీ పెట్టుబడి

- రూ. 6 వేల కోట్ల పెట్టుబడి పెట్టనున్న రెన్యూ సిస్
- సోలార్ పీవీ మాడ్యూల్, పీవీ సెల్స్ తయారీ యూనిట్ల ఏర్పాటు
- రాష్ట్ర ప్రభుత్వంతో కీలక ఒప్పందం

హైదరాబాద్,ఫిబ్రవరి19 : తెలంగాణలో భారీ పెట్టుబడి పెట్టడానికి అంతర్జాతీయ స్థాయి సంస్థ ముందుకొచ్చింది. రూ. 6 వేల కోట్ల వ్యయంతో రాష్ట్రంలో సోలార్ పీవీ మాడ్యూల్, పీవీ సెల్స్ తయారీ యూనిట్లను నెలకొల్పడానికి దిగ్గజ సంస్థ రెన్యూ సిస్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ రాష్ట్ర ప్రభుత్వంతో సోమవారం నాడు ఒప్పందం కుదుర్చుకుంది. రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలోని ఫ్యాబ్ సిటీలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో ఆ శాఖ కార్యదర్శి జయేశ్ రంజన్ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. కర్నాటక, మహారాష్ట్రలో ఆ సంస్థకు తయారీ యూనిట్లు ఉన్నప్పటికీ అదిపెద్ద తయారీ యూనిట్?ను హైదరాబాద్‌లో నెలకొల్పాలని ఆ సంస్థ నిర్ణయం సంతోషంగా ఉందన్నారు. పరిశ్రమ ఏర్పాటు చేయడానికి గానూ కావాల్సిన అన్ని సహాయ సహకారాలను ప్రభుత్వం అందిస్తుందని స్పష్టం చేశారు. ఈ పరిశ్రమ ఏర్పాటు ద్వారా హైదరాబాద్ సోలార్ పరికరాల తయారీకి హబ్?గా మారుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎలక్ట్రానిక్స్ పరికరాల తయారీని ప్రోత్సహిస్తుందని, ఈ రంగంలో మరిన్ని పెట్టుబడులను ఆకర్షిస్తామని తెలిపారు. అందుకోసం సమగ్ర ఇంధన పాలసీని రూపొందిస్తున్నామని ప్రకటించారు.అపోలో మైక్రోసిస్టమ్ సంస్థ యూనిట్ ఏర్పాటుకు భూమి పూజ హైదరాబాద్‌లోని టీఎస్ఐఐసీ ఏరోస్పేస్ పార్కులో అపోలో మైక్రోసిస్టమ్స్ సంస్థ ఏర్పాటు చేస్తున్న వెపన్స్



సిస్టమ్స్ ఇంటిగ్రేషన్ మిగతా 3లో..

# ఇందిరమ్మ రాజ్యంలో తెలంగాణ బిడ్డలకు అన్యాయం

## సోనియా, ఖర్గేలకు కవిత లేఖ

హైదరాబాద్-ఫిబ్రవరి 19

ఇందిరమ్మ రాజ్యం పేరిట అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇంటి ఆడబిడ్డలకు తీరని అన్యాయం చేస్తున్నదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. ఉద్యోగావకాశాల్లో మహిళల హక్కులను హరించేలా రోస్టర్ పాయింట్లు లేని హారిజాంటల్ రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం దారుణమని మండిపడ్డారు. తెలంగాణలో ఆడబిడ్డలకే కాకుండా వికలాంగుల ఉద్యోగాలకు భద్రత లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. నియామకాల్లో ఆడబిడ్డలకు అన్యాయం జరిగే జీవో 3ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. జీవో 3ను వెనక్కి తీసుకునేలా సీఎం రేవంత్ రెడ్డిని ఆదేశించాలంటూ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు సోమవారం నాడు ఎమ్మెల్సీ కవిత లేఖలు రాశారు. ఈ సందర్భంగా తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు మహిళలకు రోస్టర్ పాయింట్లతో కూడిన హారిజాంటల్ రిజర్వేషన్లు అమలవుతున్నాయని, మహిళలకు హారిజాంటల్ రిజర్వేషన్ ఇస్తూనే వర్టికల్ రిజర్వేషన్లతో సమానంగా అమలు చేయాలంటే రోస్టర్ పాయింట్లను పెట్టాలనే ప్రతిపాదన 1996లో తెరమీదికి వచ్చిందని పేర్కొన్నారు. దాంతో జవో 41, 56లను ప్రభుత్వం జారీ చేసిందని గుర్తు చేశారు. 100 ఉద్యోగాల ఉంటే 33 ఉద్యోగాలు కచ్చితంగా మహిళలకు వస్తాయని, అదనంగా మరన్ని ఉద్యోగాలు కూడా వచ్చే ఆస్కారం ఉండేదని వివరించారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం హారిజాంటర్ రిజర్వేషన్లు అమలు చేస్తూనే రోస్టర్ పాయింట్లు ఎత్తివేయడానికి జీవో 3ని తీసుకొచ్చిందని తెలిపారు. రోస్టర్ పాయింట్లు రద్దు చేయడం వల్ల 100 ఉద్యోగాల్లో మహిళలకు 33 ఉద్యోగాలు ఇవ్వాలన్న నిబంధనకు భంగం కలుగుతుందని, 33 కంటే తక్కువ ఉద్యోగాలు వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళలకే తీవ్రంగా నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి రాజకీయాలపై పెట్టే దృష్టి రోస్టర్ పాయింట్లపై పెట్టి ఉంటే ఈ రోజు ఆడబిడ్డలకు అన్యాయం జరిగేది కాదని అన్నారు. ఆడబిడ్డలకు అన్యాయం జరిగే జీవో3ను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ప్రకటించారు. జీవో 3ను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. జాతీయ స్థాయిలో ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ వైఖరి ఏమిటో సోనియా గాంధీ చెప్పాలన్నారు. జీవోను వెనక్కి తీసుకోవాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డికి ఆదేశాలు జారీ చేయాలని సోనియా గాంధీకి కవిత విజ్ఞప్తి చేశారు.



## ఇద్దరు విద్యుత్ డీఈలపై వేటు

హైదరాబాద్-ఫిబ్రవరి 19 విద్యుత్ సరఫరాలో నిర్లక్ష్యం వల్ల తెలంగాణలో ఇద్దరు డీఈలపై వేటు పడింది. హైదరాబాద్ గచ్చిబౌలి డీఈ గోపాలకృష్ణ, మిర్యాలగూడ డీఈ వెంకటేశ్వర్లు సస్పెన్షన్ అయ్యారు. ఎల్ సీలు తీసుకోవడం, నిరంతర విద్యుత్ సరఫరాలో గోపాల కృష్ణ నిర్లక్ష్యం బయటపడంతో అతన్ని సస్పెండ్ చేశారు. ఐటీ పరిశ్రమలకు కేంద్రమైన గచ్చిబౌలి డీఈగా గోపాలకృష్ణ దీర్ఘకాలంగా కొనసాగుతున్నారు. ఆయనపై ఇంతకుముందు కూడా ఫిర్యాదులు చేసినప్పటికీ.. ఎవరూ పట్టించుకోకపోవడంతో ఆయన అలానే కొనసా గాడు. కానీ ఈసారి మాత్రం ఆయన చర్యలను సీరియస్ గా తీసుకున్న ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసిం ది. మరోవైపు మిర్యాలగూడ డీఈ వెంకటేశ్వర్లు.. వ్యవసాయ విద్యుత్ సరఫరా విషయంలో నిర్లక్ష్య పాత్ర వహించడంతో ఆయనకు వేటు తప్పలేదు. చేసిన నిర్లక్ష్యానికి తగిన మూల్యం చెల్లించుకున్నారు. మరోవైపు.. సైబర్‌సిటీ, నల్లగొండ ఎస్‌ఈలకు కూడా షోకాజ్ నోటీసులు ఇచ్చారు అధికారులు. దక్షిణ డిస్కం సీఎండి ముషార్రఫ్ అలీపై కఠిన చర్యలు తీసుకోనుంది.

## శ్రీకల్కి ధామ్ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

### శంకుస్థాపన చేసిన ప్రధాని నరేంద్ర మోదీ



న్యూఢిల్లీ,ఫిబ్రవరి19 : ప్రధాని నరేంద్ర మోదీ ఉత్తర్ ప్రదేశ్ లో పర్యటిస్తున్నారు. సంభాల్ జిల్లాలో శ్రీకల్కి ధామ్ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. శ్రీకల్కీ ధామ్ టెంపుల్ నమూనాను ఆవిష్కరించారు. అనంతర సభలో ప్రసంగించారు. ఈ ఆలయాన్ని శ్రీకల్కి ధామ్ నిర్మాణ్ ట్రస్ట్ నిర్మిస్తోంది. ఈ ట్రస్టుకు ఛైర్మన్ గా ఆచార్య ప్రమోద్ కృష్ణం వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, శ్రీకల్కి ధామ్ నిర్మాణ్ ట్రస్ట్ ఛైర్మన్ ఆచార్య ప్రమోద్ కృష్ణం పాల్గొన్నారు. భారీగా భక్తులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ వేడుకలో పలువురు సాధువులు, మత పెద్దలు, ప్రముఖులు పాల్గొన్నారు.ప్రజల స్ఫూర్తితో మరో పవిత్ర స్థలానికి శంకుస్థాపన జరిగిందని ప్రధాని మోదీ అన్నారు. ఆచార్యులు, సాధువుల సమక్షంలో గొప్ప కల్కి ధామ్‌కు శంకుస్థాపన చేసే అదృష్టం తన లభించిందన్నారు. భారతీయ విశ్వాసానికి కల్కీ ధామ్ మరో గొప్ప కేంద్రంగా అవతరిస్తుందని నమ్మకం ఉందని తెలిపారు.

## బాఫ్టా అవార్డుల్లో ఓపెన్‌హైమర్ రికార్డు

### 'పూర్ థింగ్స్'కు ఐదు, 'ది జోన్ ఆఫ్ ఇంట్రెస్ట్'కు మూడు అవార్డులు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి19 : ప్రముఖ దర్శకుడు క్రిస్టోఫర్ నోలన్ తెరకెక్కించిన బయోగ్రాఫికల్ మూవీ 'ఓపెన్‌హైమర్' మరోసారి రికార్డు సృష్టించింది. లండన్‌లోని రాయల్ ఫెస్టివల్ హాల్‌లో 77వ బ్రిటిష్ అకాడమీ ఫిల్మ్ అవార్డుల వేడుకలో ఈ సినిమా తన సత్తా చాటింది. 2024 ఏడాదికి సంబంధించి ఈ సినిమాకు అవార్డుల పంట పండింది. ఉత్తమ చిత్రంతో పాటు ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటుడితో పాటు మొత్తం ఏడు విభాగాల్లో ఈ సినిమాకు అవార్డులు దక్కాయి. కాగా క్రిస్టోఫర్ నోలన్‌కు దర్శకుడిగా ఇదే తొలి బాఫ్టా అవార్డు కావడం విశేషం. ఇక ఇప్పటికే అత్యధిక గోల్డెన్ గ్లోబ్ అవార్డులను దక్కించుకున్న ఈ సినిమా వచ్చే నెల మార్చిలో జరగనున్న ఆస్కార్ రేసులో తన ప్లేస్‌ను మరింత సుస్థిరం చేసుకుంది. కాగా 'పూర్ థింగ్స్'కు ఐదు, 'ది జోన్ ఆఫ్ ఇంట్రెస్ట్'కు మూడు అవార్డులు దక్కాయి.

### వార్డు విజేతలు వీరే..

ఉత్తమ చిత్రం : ఓపెన్‌హైమర్
ఉత్తమ దర్శకుడు : క్రిస్టోఫర్ నోలన్ (ఓపెన్‌హైమర్)
ఉత్తమ నటుడు : సిలియన్ మర్ఫీ (ఓపెన్‌హైమర్)
ఉత్తమ నటి : ఎమ్మా స్టోన్ (పూర్ థింగ్స్)
ఉత్తమ సహాయ నటుడు : రాబర్ట్‌డౌనీ జూనియర్(ఓపెన్‌హైమర్)
ఉత్తమ సహాయ నటి : డావిన్ జాయ్ రాండాల్ఫ్ (ది హోల్డోవర్స్)
ఉత్తమ సినిమాటోగ్రఫీ : హోయిట్ వాన్ హోయిటిమా (ఓపెన్‌హైమర్)
ఉత్తమ స్క్రీన్ ప్లే : జస్టిన్ ట్రైట్, ఆర్థర్ హరారీ (అనాటమీ ఆఫ్ ఫాల్)
ఉత్తమ డాక్యుమెంటరీ : 20 డేస్ ఇన్ మరియోపోల్
ఉత్తమ విజువల్స్ : సైమన్ హ్యూస్ (పూర్ థింగ్స్)
ఉత్తమ క్యాస్టింగ్ : ది హోల్డోవర్స్
ఉత్తమ ఎడిటింగ్ : జెన్నీఫర్ లేమ్ (ఓపెన్ హైమర్)
ఉత్తమ స్కోర్ : లుడ్విగ్ గోరాన్సన్ (ఓపెన్‌హైమర్)
ఉత్తమ మేకప్ : నడియా స్టేసీ, మార్క్ కౌలియర్ (పూర్ థింగ్స్)
ఉత్తమ సౌండ్ : జానీబర్న్, టార్న్ విల్లర్స్ (ది జోన్ ఆఫ్ ఇంట్రెస్ట్)

## మరోమారు ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి!!



హైదరాబాద్-ఫిబ్రవరి 19 తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లనున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులపై కాంగ్రెస్ అధిష్టానంతో చర్చలు జరపనున్నారు. అలాగే నామినేటెడ్ పదవులు, పార్టీలో చేరికలపై చర్చించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే తెలంగాణలో కాంగ్రెస్ లోక్ సభ టిక్కెట్ల కోసం పోటీ పడుతున్న అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఆశావహుల నుంచి భారీ స్పందన లభించింది. ప్రతి నియోజకవర్గానికి భారీగా పోటీ నెలకొంది. ప్రతి చోట టిక్కెట్ కోసం పోటీ తీవ్రంగా ఉంది. మరోవైపు పార్టీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయి. ఇప్పటికే బీఆర్ఎస్ నుంచి చాలా మంది బలమైన నేతలు వచ్చారు. వారంతా వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయాలన్న యోచనలో ఉన్నారు. దీంతో కాంగ్రెస్ ఎంపీ టిక్కెట్ల కోసం పోటీ మరింత పెరిగింది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన ఆసక్తికరంగా మారింది. ఎంపీ అభ్యర్థులపై ఎంపికపై కాంగ్రెస్ అధిష్టానం పెద్దలతో రేవంత్ రెడ్డి చర్చలు జరపనున్నారు. ఈ భేటీలో ఎంపీ అభ్యర్థులపై కొంత వరకు క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.మరోవైపు తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో పదవుల కోసం కూడా పోటీ పెరిగింది. ఎమ్మెల్యే టిక్కెట్ దక్కని కొందరు కీలక నేతలు ఇప్పుడు ఎంపీ టిక్కెట్ రేసులో ఉన్నారు. చాలాకాలం నుంచి పార్టీలో పనిచేస్తున్నా ఎమ్మెల్యే టిక్కెట్ దక్కిని నేతలు నామినేటెడ్ పదవులు ఆశిస్తున్నారు. ఈ అంశాలపైనా ఢిల్లీ పెద్దలతో సీఎం రేవంత్ రెడ్డి చర్చిస్తారని తెలుస్తోంది.

## అమెరికాలో మరోసారి తుపాకుల గర్జన

### మిన్నెసోటాలో పోలీసులతో సహా ముగ్గురి కాల్చివేత



మిన్నెసోటా,ఫిబ్రవరి19 : అమెరికాలో మరోసారి తుపాకులు గర్జించాయి. గుర్తు తెలియని సాయుధుడొకరు జరిపిన కాల్పుల్లో ఇద్దరు పోలీసు అధికారులు, అగ్నిమాపక సిబ్బంది ఒకరు మృతి చెందారు. మినియా పోలిస్ సబర్బ్ బన్స్‌విల్లెలో ఈ ఘటన చోటు చేసుకుంది.షూటర్ కూడా చనిపోయినట్టు అనుమాని స్తున్నారు. ఓ కుటుంబం ప్రమాదంలో చిక్కుకుందని, కుటుంబసభ్యులను దుండగుడు నిర్బంధించాడనే ఫోన్ కాల్ రావడంతో పోలీసులు ఆ ప్రాంతానికి చేరుకున్నారు. ఆ ఇంట్లో 2-15 ఏళ్ల వయసున్న ఏడుగురు పిల్లలు ఉన్నారని వారు తెలిపారు. లొంగిపోవాలని అధికారులు చెబుతున్నా.. తొలుత దుండగుడే కాల్పులకు తెగబడ్డాడు. దీంతో ఇద్దరు పోలీసు అధికారులు, అగ్నిమాపక సిబ్బంది ఒకరు మరణించారు. మరొక అధికారి గాయపడ్డాడు. దుండగుడి వద్ద పలు ఆయుధాలు, పెద్ద ఎత్తున మందుగుండు సామగ్రి ఉన్నట్టు దర్యాప్తు అధికారులు వెల్లడించారు.

## గృహజ్యోతి అమలుకు సిద్ధముతున్న మార్గదర్శకాలు

### అర్హులను తేల్చేపనిలో అధికారులు

హైదరాబాద్-ఫిబ్రవరి 19





తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక.. ఇచ్చిన ఆరు హామీలను నెరవేరుస్తామని చెప్పిన రేవంత్ సర్కార్.. చెప్పిన మాట ప్రకారం ఒక్కోహామీని అమలు చేస్తూ వస్తోంది. ఇటీవలే మరో రెండు పథకాల అమలుకు మంత్రివర్గం ఆమోదం తెలుపగా.. వాటి అమలుకు కార్యాచరణ సిద్ధమవుతోంది. అందులో గృహజ్యోతి అమలుకు మార్గదర్శకాలు సిద్ధమయ్యాయి. 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ పథకం అమలుకు ముహూర్తం ఖరారైంది. అయితే.. నెలకు 200 యూనిట్లకు మించి విద్యుత్ వాడినవారికి ఈ పథకం వర్తించదు. ఇప్పటికి ఈ పథకం కోసం కోటి 9 లక్షల, 1255 దరఖాస్తులు రాగా.. వాటిలో 64 లక్షల 57 వేల 891 మంది తెల్లరేషన్ కార్డుదారులు ఉన్నారు. గృహజ్యోతి అమలుకు ఏటా.. రూ.4,164.29 కోట్ల ఖర్చు ఉంటుందని రాష్ట్ర ఇంధనశాఖ అంచనా వేసింది. అలాగే పథకానికి ఎవరెవరు అర్హులవుతారో తేల్చే అంశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మార్చి 1వ తేదీ నుంచి గృహజ్యోతి పథకం అమల్లోకి రానుండగా.. 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ సరఫరా పథకం అమలు విషయంలో కొన్ని షరతులు వర్తిస్తాయి. గత ఆర్థిక సంవత్సరం 2022-23 నెలకు సగటున వాడిన విద్యుత్ కు అదనంగా 10 శాతం విద్యుత్ ను మాత్రమే గృహజ్యోతి పథకం కింద ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేయనుంది. 2022-23లో నెలకు సగటున 200 యూనిట్లకు మించి విద్యుత్ ను వాడినట్లైతే ఈ పథకం వర్తించదు. లబ్ధిదారుడి రేషన్ కార్డు ఆధార్ తో అనుసంధానమై ఉండాలి. విద్యుత్ బిల్లుల బకాయిలు ఉండకూడదు. నెలకు 101 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ ను పొందుతున్న ఎస్సీ, ఎస్టీలకు కూడా గృహజ్యోతి వర్తిస్తుంది. 64,57,891 తెల్లరేషన్ కార్డుదారుల్లో.. 34 లక్షల 59 వేల 585 మంది దరఖాస్తుదారులు మాత్రమే గృహ విద్యుత్ కనెక్షన్ ను కలిగి ఉంటారు.

## మెదక్ మాజీ ఎమ్మెల్యే డ్రైవర్ ఆత్మహత్య

మెదక్,ఫిబ్రవరి19 : కుటుంబ కలహాలతో మాజీ ఎమ్మెల్యే కారు డ్రైవర్ ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన మెదక్ పట్టణంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చిన్న శంకరం పేట మండలం గవ్వల పల్లికి చెందిన శివ రాములు (42) మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి వద్ద డ్రైవర్‌గా పని చేశాడు.రాములు తన భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి మెదక్ పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ పిల్లి కొట్టాల్ వద్ద ఉంటున్నారు. ఫిబ్రవరి 18న భార్య భర్తల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. రాములు తన భార్య ఇంట్లో లేని సమయంలో గొడవ జరిగిన రాత్రి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఉదయం కుమారుడు లేచి చూసే సరికి ఫ్యాన్‌కు వేలాడుతున్న శివ రాములు మృతదేహం కనిపించింది.వెంటనే పోలీస్‌లకు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు

## యూసుఫ్‌గూడలో యువకుడి వీరంగం

హైదరాబాద్-ఫిబ్రవరి19 యూసుఫ్‌గూడలో ఓయువకుడు ట్రాఫిక్ ఎస్సైతో వీరంగం సృష్టించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి రెచ్చిపోయాడు. నాకు చలానా రాస్తే నీ ఉద్యోగం ఊడుతుంది అని బెదిరించాడు. దీంతో ట్రాఫిక్ ఎస్ఐ నరేశ్ ఆ యువకుడిపై జూబ్లీహిల్స్‌లో ఫిర్యాదు చేశారు. హైదరాబాద్‌లోని యూసుఫ్‌గూడలోఓయువకుడు రెచ్చిపోయాడు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడమే కా కుండ.. ట్రాఫిక్ పోలీసులపై విరుచుకుపడ్డాడు. నిబంధనలుఉల్లంఘించిన అతన్ని ట్రాఫిక్ పోలీస్ ఎస్సై నరేశ్ ఆపాడు. దీంతో కోపోద్రే కానికి గురైన ఆ యువకుడు ఎస్సైని బండ బూ తులు తిట్టాడు. తనకు చలానా రాస్తే ఆ ట్రాఫిక్ పోలీస్‌కి ఉద్యోగం ఊడుతుందన్నాడు. తను సైకోనని.. అంతు చూస్తానని హెచ్చరిం చాడు. పంజాగుట్ట పోలీసులను తన గురించి అడిగి తెలుసుకో మని రెచ్చిపోయాడు. బైక్‌పై పెట్రోల్ పోసి నిప్పంటిస్తానని వీరంగం సృష్టిం చాడు. దీంతో సహనం కోల్పోయిన ట్రాఫిక్ ఎస్సై నరేశ్.. జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశా రు. ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసు లు కేసునమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.

## ఛత్తీస్‌గఢ్ సాయుధ బలగాల పెట్రోలింగ్..



సీఏఎఫ్ కమాండర్‌ను పొట్టనపెట్టుకున్న మావోలు

బిజాపూర్,ఫిబ్రవరి19 : ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బిజాపూర్ జిల్లా ఏజెన్సీలో మావోయిస్టులు సాయుధ బలగాల కమాండర్ స్థాయి అధికారిని దారుణంగా చంపారు. అందిన సమాచారం మేరకు.. కుట్రు పోలీస్‌స్టేషన్ పరిధిలోని దర్బా గ్రామంలో ఆదివారం జరిగే సంతకు ఛత్తీస్‌గఢ్ సాయుధ బలగాల 4వ బెటాలియన్ జవాన్లు పెట్రోలింగ్ చేస్తున్నారు. ఈ క్రమంలో ఛత్తీస్‌గఢ్ ఆర్మ్‌డ్ ఫోర్స్ (సీఏఎఫ్) 4వ బెటాలియన్ కమాండర్ తిజౌరామ్ భూర్య ఆదివారం కుట్రు పోలీస్‌స్టేషన్ పరిధి అటవీప్రాంతంలోని సీఏఎఫ్ క్యాంప్‌నకు 200 మీటర్ల దూరంలో తన సిబ్బందితో కలిసి వంట చెరకు సేకరిస్తున్నాడు. అప్పటికే కాపు కాసిన మావోయిస్టులు ఉదయం 9.30 గంటల సమయంలో గ్రామీణుల వేషధారణలో వచ్చి ఏమరుపాటుగా ఉన్న కమాండర్ తేజో రాం బౌర్యాను అపహరించారు. అనంతరం అతని తలపై గొడ్డలితో వేటు వేశారు. దీంతో ఆయన అక్కడికక్కడే కుప్పకూలి, ప్రాణాలొదిలారు. ఆ వెంటనే మావోయిస్టులు అక్కడి నుంచి పరారయ్యారు. సమాచారం అందుకున్న బలగాలు సంఘటనా స్థలానికి చేరుకోగా రక్తపు మడుగులో ఉన్న భూర్య విగతజీవిగా ఉండటం గమనించారు. భూర్య మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రానికి తరలించారు. కమాండర్ హత్యను సీరియస్‌గా తీసుకున్న అక్కడి పోలీస్ ఉన్నతాధికారులు ఘటన జరిగిన స్థలంలో భారీగా భద్రతా దళాలను మోహరించి, గస్తీ నిర్వహించారు. మావోయిస్టుల కోసం పెద్ద ఎత్తున గాలింపు చేపట్టారు. మావోయిస్టుల కోసం గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. కాగా, హత్యకు గురైన కమాండర్ తేజో రాం బౌర్యా స్వగ్రామం నారాయణ్‌పూర్ జిల్లాలోని భానుప్రతాపపురంగా అధికారులు వెల్లడించారు. మరోవైపు మావోయిస్టు పార్టీ దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ షరతులతో కూడిన చర్చలకు అంగీకరిస్తున్నట్లు ఇప్పటికే ఛత్తీస్‌గఢ్ ఉప ముఖ్యమంత్రి విజయ్‌శర్మ పిలుపు మేరకు ప్రకటన విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఇలాంటి సందర్భంలో మావోయిస్టులు ఓ కమాండర్‌ను పొట్టన పెట్టుకోవడం ఎలాంటి పరిణామాలకు దారి తీస్తుందోనని సర్వత్రా చర్చజరుగుతోంది. కాగా గత నెలలోనూ ఇదే రాష్ట్రంలోని సుక్మా ప్రాంతంలో నక్సల్స్ జరిపిన దాడిలో ముగ్గురు సీఆర్‌పీఎఫ్ జవాన్లు మృతి చెందగా, మరో 14 మంది గాయపడ్డారు. భద్రతా సిబ్బంది సంయుక్త బృందం సెర్చ్ ఆపరేషన్‌లో ఉండగా టేకలగూడెం గ్రామ సమీపంలో ఈ సంఘటన జరిగింది.

## జవహర్‌నగర్ మేయర్‌పై అవిశ్వాసం తీర్మానం

### మేయర్‌పై నెగ్గిన అవిశ్వాసం

హైదరాబాద్-ఫిబ్రవరి 19



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్‌నగర్ మేయర్ పై అసమ్మతి వర్గం పెట్టిన అవిశ్వాసం తీర్మానం గెలిచింది. దీంతో మేయర్ మేకల కావ్యపై పదవి నుంచి దిగిపోయారు. జవహర్ నగర్ నగరపాలక సంస్థలో మేయర్ సహా 28 మంది కార్పొరేటర్లు ఉన్నారు. అవిశ్వాసం తీర్మానంపై ఓటింగ్ నిర్వహించారు. 20 మంది సభ్యులు మేయర్ మేకల కావ్యకు వ్యతిరేకంగా ఓటు వేశారు. దీంతో ఆమె పదవిని కోల్పోయారు. అవిశ్వాస తీర్మానం వివరాలను ఆర్డీవో అధికారికంగా ప్రకటించారు. అవిశ్వాస తీర్మానం సమయంలో జవహర్ నగర్ లో రాజకీయం వేడెక్కింది. అసమ్మతి వర్గం 20 మంది కార్పొరేటర్లు స్పెషల్ వాహనంలో అవిశ్వాస తీర్మాన పరీక్షకు హాజరయ్యారు. కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్ అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ చేపట్టారు. మొత్తం జవహర్ నగర్ కార్పొరేషన్ లో మొత్తం 28 మంది కార్పొరేట్లు ఉన్నారు. కానీ అనారోగ్యంతో 16వ డివిజన్ కార్పొరేటర్ మరణించారు. దీంతో మిగిలిన 27 మందితో ఓటింగ్ నిర్వహించారు. అందుకే 20 మంది మేయర్‌కు వ్యతిరేకంగా ఓటు వేశారు. అవిశ్వాస తీర్మానాన్ని బలపర్చారు. 20 మంది అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా ఓటేశారని ఆర్డీవో వెంకట ఉపేందర్ ప్రకటించారు.ఈ వివరాలను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్‌కు పంపిస్తామని తెలిపారు. అవిశ్వాస తీర్మానం వేళ జవహర్‌నగర్ లో పోలీసులు ఆంక్షలు విధించారు. ఆ ప్రాంతంలో 144 సెక్షన్ అమలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. పదవి కోల్పోవడంతో కార్పొరేషన్ కార్యాలయం నుంచి మేయర్ కావ్య వెళ్లిపోయారు. తనపై కారణంలేకుండానే అవిశ్వాస తీర్మానం పెట్టారని ఆరోపించారు. తమ స్వలాభం కోసం కొందరు కార్పొరేటర్లు ఈ పని చేశారని విమర్శించారు.

## ఈడీని మూసేస్తే బీజేపీ ఖాళీ అవుతుంది

(మొదటిపేజీ తరువాయి)

రాజే వంటి బీజేపీ నేతలు సొంత పార్టీలను ఏర్పాటు చేసుకుంటారని అన్నారు.కాంగ్రెస్ నేత, న్యాయవాది అభిషేక్ సింఘ్వీ నివాసంలో ఆదివారం లంచ్ సమయంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో ఈడీ ఇచ్చిన ఆరు సమన్లను కేజ్రీవాల్ దాటవేసిన తర్వాత ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈడీ సమన్లు చట్టవిరుద్ధమైనవని, రాజకీయ ప్రేరేపితమైనవని కేజ్రీవాల్ విమర్శించారు. తనను ఎన్నికల్లో ప్రచారం చేయకుండా నిరోధించడానికే సమన్లు పంపించినట్లు ఆయన ఆరోపించారు. ఈ కేసులో ఆప్ కీలక నేతలైన సత్యేందర్ జైన్, మనీష్ సిసోడియా, సంజయ్ సింగ్‌లను ఈడీ అరెస్ట్ చేసి, జైలులో వేసింది.

## తమిళనాడులో కొత్త పార్టీల హవా

(మొదటిపేజీ తరువాయి)

ముందుకు వెళ్లాలని దిశానిర్దేశం చేశారు. 2024లో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఎవరికి మద్దతు ఇవ్వకూడదని కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. జిల్లాల వ్యాప్తంగా పార్టీ సభ్యత్వ నమోదుకు క్యాంపులు ఏర్పాటు చేయాలని పార్టీ ముఖ్య నాయకులకు ఆదేశించారు. అందుకోసం పార్టీలో కొందరు మహిళలకు నియామకాలు చేపట్టాలని తెలిపారు. వీరితో ప్రత్యేకంగా మహిళా విభాగం ఏర్పాటు చేయాలని కోరారు. ఇందుకోసం ప్రత్యేక యాప్ రూపొందిస్తున్నట్లు సమాచారం. 2 కోట్ల మందిని పార్టీ సభ్యులుగా చేర్చాలని అందుకు తగిన కార్యాచరణను మార్గదిర్దేశం చేశారు. కోలీవుడ్ స్టార్ హీరో దళపతిగా పేరున్న విజయ్ ఫిబ్రవరి 2న తమిళగ వెట్రి కళగం అనే పేరుతో సొంత రాజకీయ పార్టీని ప్రకటించారు. గత కొంత కాలంగా ప్రజలకు సేవ చేయాలన్న సంకల్పంతో ఉన్న విజయ్ రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చి అందరినీ ఆశ్చర్యపరిచారు. ప్రస్తుతం చేతిలో రెండు లు ఉన్నప్పటకీ వాటిని త్వరితగతిన పూర్తిచేసుకుని ప్రజల్లోకి వెళ్లాలని ప్రణాళికలు రచిస్తున్నారు. ఈ తరుణంలోనే పార్టీ ముఖ్య సభ్యులతో కీలక సమావేశం నిర్వహించి ఈ నిర్ణయాలు తీసుకోవడం తమిళనాడులో రాజకీయంగా సంచలనం సృష్టిస్తోంది.

## డీఎంకే పార్టీతో కమల్ హాసన్ పొత్తు

(మొదటిపేజీ తరువాయి)

రెండు రోజుల్లో శుభవార్తతో మిమ్మల్ని కలుస్తానని, పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన పనులు బాగానే జరుగుతున్నాయని, మంచి అవకాశం వస్తుందని, పొత్తుకు సంబంధించి రెండు రోజుల్లో నిర్ణయం ప్రకటిస్తామని తెలిపారు.కమల్ హాసన్ తన అప్ కమింగ్ మూవీ 'థగ్ లైఫ్' ప్రిపరేషన్ వర్క్ తర్వాత అమెరికా నుంచి సోమవారం చెన్నై చేరుకున్నారు. గతేడాది సెప్టెంబర్‌లో డీఎంకే నేత, తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్, కమల్ హాసన్ పార్టీలో పొత్తు పెట్టుకుంటామని హింట్ ఇచ్చారు. అయితే, ఎన్నికల సమయంలో పొత్తుపై పార్టీ నేతలు నిర్ణయం తీసుకుంటారని అన్నారు. అదే సమయంలో.. సనాతనధర్మం గురించి మాట్లాడి దేశవ్యాప్తంగా విమర్శలు పాలైన ఉదయనిధి స్టాలిన్ గురించి ఉద్దేశిస్తూ.. చిన్న పిల్లవాడిని(ఉదయనిధి)ని టార్గెట్ చేస్తున్నారని, ఆయనను సమర్థిస్తూ కమల్ మద్దతు తెలిపారు. 2018లో కమల్ హాసన్ 'మక్కల్ నీది మయ్యం'ని స్థాపించారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో, 2021 అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని చవిచూశారు. 2022 డిసెంబర్ నెలలో తమిళనాడులో రాహుల్ గాంధీ 'భారత్ జోడో యాత్ర'లో కమల్ హాసన్ కలిసి నడిచారు.

## రైతుసంఘాలకు కేంద్రం పలు ప్రతిపాదనలు

(మొదటిపేజీ తరువాయి)

తమ సంఘాలతో చర్చించి, నిపుణుల అభిప్రాయాలు కూడా తీసుకుని ఒక నిర్ణయానికి వస్తామని వివరించారు. అయితే రైతు రుణమాఫీ వంటి డిమాండ్లు ఇంకా అపరిష్కృతంగానే ఉన్నాయని, దానిపై రెండ్రోజుల్లో స్పష్టత వస్తుందని తెలిపారు. ప్రస్తుతానికి ఢిల్లీ చలో కార్యక్రమానికి తాత్కాలికంగా బ్రేక్ ఇచ్చినట్లు తెలిపారు. మరోవైపు నిరసనలో పాల్గొన్న వృద్ధ రైతు గుండెపోటుతో మరణించాడు. పంజాబ్-హర్యానా సరిహద్దు ప్రాంతమైన శంభులో ఘటన జరిగింది. కనీస మద్దతు ధరతోపాటు పలు డిమాండ్ల సాధన కోసం రైతులు మరోసారి పెద్ద ఎత్తున నిరసన తెలపడానికి ఢిల్లీ బాటపట్టారు. అయితే హర్యానాలోని శంభు సరిహద్దు వద్ద పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో రైతులు అక్కడ పెద్ద సంఖ్యలో మోహరించారు. శుక్రవారం ఉదయం 78 ఏళ్ల రైతుకు గుండెపోటు వచ్చింది. దీంతో తెల్లవారుజామున 4 గంటలకు రాజ్‌పురాలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పాటియాలాలోని ప్రభుత్వ రాజింద్ర ఆసుపత్రికి అతడ్ని రిఫర్ చేశారు. అక్కడకు తరలించి అత్యవసర విభాగంలో చికిత్స అందిస్తుండగా ఆ వృద్ధ రైతు మరణించాడు. మృతుడ్ని పంజాబ్‌లోని గురుదాస్‌పూర్ జిల్లాకు చెందిన జ్ఞాన్ సింగ్‌గా గుర్తించారు. తొలి విడత నిరసనలో కూడా పలువురు రైతులు చనిపోయారు. మరోవైపు చండీగఢ్‌లో రైతు సంఘాల నేతలతో కేంద్ర మంత్రులు జరిపిన చర్చలు అసంపూర్తిగా ముగిశాయి. ఇప్పటి వరకు మూడు దఫాలుగా చర్చలు జరిపినా ఫలితం లేకపోయింది. హర్యానా ప్రభుత్వం, పోలీసుల చర్యలపై రైతు సంఘాల నేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎంఎస్‌పీకి చట్టపరంగా హామీ, ఇతర డిమాండ్లపై చర్చించారు.

## మూడో సారి మోదీ మళ్ళీ ప్రధాని కాబోతున్నారు

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికలు మహాభారత యుద్ధమన్నారు. విపక్షాలు కౌరవ సైన్యంగా ఉంటే వాళ్ళను మోడీ నేతృత్వంలో బీజేపీ గెలుపు ఖాయమన్నారు. రాహుల్ భారత్ జోడో కాదు కాంగ్రెస్ జొడో చేపడితే కరెక్ట్ అన్నారు. ఇండియా కూటమి నుంచి పార్టీలు బయటకు వస్తున్నాయన్నారు. మోడీ అభివృద్ధికి ప్రజలు పట్టం కడుతున్నారని తెలిపారు.తెలంగాణలో బీఆర్ఎస్ ను మార్చాలనే మార్పుతో కాంగ్రెస్ గెలిచిందన్నారు. కాంగ్రెస్ పెట్టిన బడ్జెట్ కు పాలనకు పొంతన లేదన్నారు. ఆరు గ్యారంటిల అమలు గందరగోళంగా ఉందన్నారు. మసిపూసి గారడీ చేసి పార్లమెంట్ ఎన్నికల్లో గట్టెక్కేందుకు కాంగ్రెస్ ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. బీజేపీ నీ ఎదుర్కొనేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ లు రహస్య ఒప్పందంతో ఉన్నాయని కీలక వ్యాఖ్యలు చేశారు. కొట్టినట్టు చేస్తే, ఏడ్చినట్టు అన్నట్లు నాటకాలు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అవినీతి పై చర్యలేవి? అని ప్రశ్నించారు. రేవంత్ కు బీఆర్ఎస్ తో ఢీ కొట్టాలని ఉన్నా.. ఢిల్లీ పెద్దలు రహస్య ఒప్పందం చేసుకున్నారని అన్నారు. అన్ని విషయాలు ప్రజల్లోకి తీసుకువెళతామన్నారు. బీజేపీ ఎన్నడైనా బీఆర్ఎస్ తో పోటిచేసిందా? అని ప్రశ్నించారు. సిట్టింగ్ ఎంపీలు సైతం మాతో టచ్ లో ఉన్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. లిక్కర్ కేసు ఈడి విచారణ చేస్తోందన్నారు. తప్పు చేసిన వాళ్లపై చర్యలు తీసుకుంటారన్నారు.మేడిగడ్డ ప్రాజెక్ట్ పై కేంద్రం ఇచ్చిన నివేదిక పై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు? అని ప్రశ్నించారు. బీఆర్ ఎస్ మునిగిపోయిన పడవ అన్నారు. ఆధారాలు ఉంటే ఈడి వదలదన్నారు. కవిత కేసు విషయంలో విచారణ జరుగుతోందన్నారు. లిక్కర్ కేసులో అరెస్టయిన వాళ్లకు కోర్టులు బెయిల్ ఇవ్వడం లేదంటే ఆధారాలు ఉన్నట్లే అన్నారు. మాకు పక్షం, పాతమ్ అంటూ ఏం లేదన్నారు. కాళేశ్వరం విషయంలో సీబీఐ విచారణ చేస్తే వాస్తవాలు బయటకు వస్తాయన్నారు. 17 సీట్లలో బీజేపీ పోటీ చేస్తుందన్నారు. బీఆర్ఎస్ తో పొత్తు లేదు, పార్లమెంట్ బోర్డ్ మెంబర్ గా చెప్తున్నా అన్నారు. వాళ్ళు కాళ్ళ బేరానికి వచ్చినా పొత్తు ఉండదన్నారు. ఆంధ్రలో పొత్తులపై అధిష్టానం నిర్ణయిస్తుందన్నారు. ఏపి లో జనసేన తో పొత్తు ఉందన్నారు. 17 సీట్లలో బీజేపీ పోటీ చేస్తుందన్నారు. బీఆర్ఎస్ తో పొత్తు లేదు, పార్లమెంట్ బోర్డ్ మెంబర్ గా చెప్తున్నా అన్నారు. వాళ్ళు కాళ్ళ బేరానికి వచ్చినా పొత్తు ఉండదన్నారు. ఆంధ్రలో పొత్తులపై అధిష్టానం నిర్ణయిస్తుందన్నారు.

## బీజేపీ,బీజేపీ పొత్తుపై ఊహాగానాలు!!

(మొదటిపేజీ తరువాయి)

కాపాడుకోవాలంటే మెజారిటీ లోక్‌సభ సీట్లలో గెలవడం బీఆర్ఎస్‌కు చాలా ముఖ్యం. రేపు జాతీయ పార్టీ ప్రయత్నాలను మరింత ముందుకు తీసుకెళ్లాలన్నా.. అంతా నెంబర్ గేమ్‌లోనే ఉంటుంది. అందుకే, లోక్‌సభ ఎన్నికల్లో వీలైనన్ని ఎక్కువ సీట్లు గెలవాలనే టార్గెట్ పెట్టుకున్నారు కేసీఆర్. మొన్నటి ఎన్నికల్లో మొత్తం 7 పార్లమెంట్ సెగ్మెంట్లలోని అసెంబ్లీ నియో జక వర్గాల్లో బీఆర్ఎస్‌కు ఆధిక్యత కనిపించింది. అంటే, ఆ ఏడు పార్లమెంట్ స్థానాలపై గట్టిగా ఫోకస్ పెడితే కచ్చితంగా గెలవొచ్చనే భావనలో ఉందీ పార్టీ. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ ఒకటేనన్న నినాదం ఈ రెండు పార్టీలను బాగా దెబ్బతీసింది. ఇప్పుడు ఏకంగా పొత్తు వరకు టాపిక్ వెళ్లిపోయింది. బీఆర్ఎస్‌తో పొత్తు ఉండదని బీజేపీ చాలా బలంగా చెబుతోంది. కిషన్‌రెడ్డి, కె.లక్ష్మణ్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఈటల రాజేందర్.. వీళ్లంతా పొత్తు ఉండబోదని క్లారిటీ ఇస్తున్నారు. కానీ ఆకస్మాత్తుగా కేసీఆర్ ఢిల్లీ పర్యటన సమాచారంతో మళ్లీ అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## అంతర్జాతీయ సంస్థ భారీ పెట్టుబడి

(మొదటిపేజీ తరువాయి)

యూనిట్ భూమి పూజ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ఈ పరిశ్రమ వల్ల రానున్న మూడేళ్లలో దాదాపు 400 మందికి ఉపాధి లభిస్తుందని చెప్పారు. తెలంగాణలో ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలు కోర్ రంగాలుగా ఉన్నాయని, ఈ రంగాల్లో అనేక ఎంఎస్ఎంఈ పరిశ్రమలు ఉన్నాయని పేర్కొన్నారు. బోయింగ్, ఎయిర్ బస్, సాఫ్రాన్, జీఈ ఏవియేషన్ వంటి సంస్థలకు హైదరాబాద్ నిలయంగా మారిందని వివరించారు. ఈ రంగంలో రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ అవార్డులను అందుకుందని తెలియజేశారు.

# ప్రధాని మోడీ జమ్మూలో పర్యటన

### పలు ప్రాజెక్టులను ప్రారంభించే అవకాశం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి19 : ప్రధాని నరేంద్ర మోదీ ఫిబ్రవరి 20న జమ్మూకశ్మీర్‌లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆయన పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఈ ప్రాజెక్టులన్నింటి ఖర్చు రూ.30,500 కోట్లు. జమ్మూ కాశ్మీర్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా అవతరించిన తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ చేపట్టిన రెండో పర్యటన ఇది. ప్రధాని ఈ పర్యటనను జాతికి అంకితం చేయనున్నారు. ఈ సమయంలో ప్రధాని మోడీ జమ్మూలో నిర్మించిన ఎయిమ్స్ ను కూడా ప్రారంభించబోతున్నారు. ఈ ఆసుపత్రికి పునాది రాయిని మోడీ 2019 ఫిబ్రవరిలో వేశారు. ఎయిమ్స్ ప్రారంభోత్సవంతో కాశ్మీర్‌తో పాటు లేహ్ లడఖ్, పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్ ప్రజలు చికిత్స కోసం అక్కడక్కడ తిరగాల్సిన అవసరం ఉండదు. అంతేకాకుండా 48.1 కి.మీ పొడవైన బనిహాల్-సంగల్దాన్ రైల్వే సెక్షన్‌ను కూడా ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. ఈ రైలు విభాగం కాశ్మీర్‌ను దేశంలోని ఇతర ప్రాంతాలతో కలుపుతూ 272 కి.మీ పొడవైన ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైలు విభాగంలో ముఖ్యమైన భాగం. రాంబన్ జిల్లా చుట్టుపక్కల గ్రామాల ప్రజలలో ఈ రైల్వే సెక్షన్ పట్ల చాలా ఉత్సాహం ఉంది. దీంతో ప్రతి సీజన్‌లోనూ తక్కువ ఖర్చుతో ఆ ప్రాంత ప్రజలకు నమ్మకమైన రవాణా సౌకర్యం లభిస్తుంది. దేశవ్యాప్తంగా విద్యను ప్రోత్సహించేందుకు పలు విద్యాసంస్థలకు శంకుస్థాపన చేయడమే కాకుండా ఇతర ప్రాంతాల్లో నిర్మించిన సంస్థలను కూడా ఆయన ప్రారంభిస్తారు. ఇందులో దాదాపు రూ.13,375 కోట్ల విలువైన పలు ప్రాజెక్టులకు ప్రధాని ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేయనున్నారు. దేశంలో మూడు కొత్త ఐఐఎంలు అంటే ఐఐఎం జమ్మూ, ఐఐఎం బోధ్ గయా, ఐఐఎం విశాఖపట్నంలను జమ్మూ నుంచే ప్రారంభించనున్నారు. కేంద్రీయ విద్యాలయానికి సంబంధించి 20 కొత్త భవనాలు, దేశవ్యాప్తంగా 13 కొత్త నవోదయ విద్యాలయ భవనాలను కూడా ఆయన ప్రారంభించనున్నారు. ఇవి కాకుండా, ఇతర సంస్థలు కూడా ప్రారంభించనున్నారు. దేశవ్యాప్తంగా విద్యార్థుల విద్యా అవసరాలను తీర్చడంలో ఇది ఒక ముఖ్యమైన దశగా పరిగణించబడుతుంది. ఇదిలా ఉండగా, జమ్మూ విమానాశ్రయంలో కొత్త టెర్మినల్ భవనానికి కూడా ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు. ఈ కొత్త టెర్మినల్ 40 వేల చదరపు మీటర్లలో విస్తరించి ఉంది. ఇందులో సుమారు 2000 మంది ప్రయాణికులకు సేవలను అందించవచ్చు. దీనితో పాటు, ఈ టెర్మినల్‌లో ఆధునిక సౌకర్యాలు కూడా ఉంటాయి.



ఈ కార్యక్రమంలో జమ్మూ : కత్రా మధ్య నిర్మించిన ఢిల్లీ-అమృత్‌సర్-కత్రా ఎక్స్‌ప్రెస్‌వే రెండు ప్యాకేజీలతో పాటు ఇతర ముఖ్యమైన రహదారి ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపన చేస్తారు. జమ్మూలో కామన్ యూజర్ ఫెసిలిటీ పెట్రోలియం డిపోను అభివృద్ధి చేసే ప్రాజెక్టుకు కూడా ఆయన శంకుస్థాపన చేస్తారు. దీని వ్యయం సుమారు రూ. 677 కోట్లు.

# సార్ మమ్మల్ని ఆదుకోండి..

### సీఎం రేవంత్‌కు 2008 డీఎస్సీ అభ్యర్థుల అభ్యర్థన

హైదరాబాద్,ఫిబ్రవరి19 : 2008లో నాటి రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 6వ తేదీన 35 వేల పోస్టులతో మెగా డీఎస్సీని ప్రకటించింది. ఎస్జీటీ పోస్టులను కామన్ మెరిట్ ప్రకారం భర్తీ చేస్తామని, బీఈడీ, డీఈడీ అభ్యర్థులు అర్హులని చెప్పింది. సుమారు 50 రోజుల తర్వాత ఎస్జీటీ పోస్టుల్లో 30 శాతం డీఈడీ అభ్యర్థులకు కేటాయిస్తూ 2009 జనవరి 29వ తేదీన జీవో నంబర్ 28ను తీసుకొచ్చింది. బీఈడీ అభ్యర్థులు కోర్టుకు వెళ్లగా కామన్ మెరిట్ ప్రకారం భర్తీ చేయాలని కోర్టు తీర్పు ఇచ్చింది. ప్రభుత్వం నియమించిన కేబినెట్ సబ్ కమిటీ కూడా కామన్ మెరిట్ ప్రకారం భర్తీ చేయాలని సూచించింది. దీంతో నోటిఫికేషన్ ప్రకారమే ఉద్యోగాలను భర్తీ చేయాలని ప్రభుత్వం 2010 జూన్ 21న.. జీవో 27ను విడుదల చేసింది. దీని ప్రకారం అధికారులు నియామక కౌన్సిలింగ్ ప్రక్రియను ప్రారంభించారు. జిల్లాల వారీగా కామన్ మెరిట్ ప్రకారం ఎంపికైన అభ్యర్థుల జాబితాను అధికారులు ప్రకటించారు. 2009 జూన్ 27వ తేదీన కౌన్సిలింగ్ ప్రక్రియ కూడా మొదలైంది. డీఈడీ అభ్యర్థులు పరిపాలన ట్రిబ్యునల్‌ను ఆశ్రయించగా.. జూన్ 28న కౌన్సిలింగ్‌పై స్టే విధించింది. జీవో 28 ప్రకారం 30 శాతం కోటా కల్పిస్తూ కౌన్సిలింగ్ నిర్వహించాలని ట్రిబ్యునల్ ఆదేశించింది. దీంతో అధికారులు కౌన్సిలింగ్ నిలిపివేశారు. ఆ తర్వాత 30 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ కొత్త మెరిట్ లిస్టు విడుదల చేసి 2010లో ఉద్యోగాలు ఇచ్చారు. దీంతో మంచి మార్కులు సాధించినా ఉద్యోగం రాక ఉమ్మడి రాష్ట్రంలో దాదాపు 3500 మంది బీఈడీ అభ్యర్థుల కలలు కుప్పకూలిపోయాయి. ఇందులో తెలంగాణ అభ్యర్థులు 1200 మంది వరకు ఉన్నారు. అప్పటి నుంచి వారు తమకు న్యాయం చేయాలని ప్రభుత్వం చుట్టూ.. కోర్టుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. ధర్నాలు, రాస్తా రోకోలు, నిరాహార దీక్షలు.. ఇలా అన్ని ప్రయత్నాలు చేశారు. 2013 జూలై 15న సుప్రీంకోర్టు బీఈడీ అభ్యర్థులకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఉద్యోగాలు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని సూచించింది. అయినా నాటి ప్రభుత్వం పట్టించుకోలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే న్యాయం చేస్తామని చెప్పి ఇందిరా పార్కులో హామీ ఇచ్చిన టీఆర్ఎస్.. అధికారంలోకి వచ్చాక మాట మార్చింది. 2016 జనవరి 3వ తేదీన నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా బీఈడీ అభ్యర్థుల ప్రతినిధులను సచివాలయానికి పిలిపించుకున్నారు. వారికి జరిగిన అన్యాయాన్ని వారం రోజుల్లోగా సరిదిద్దాలని అధికారులను ఆదేశించారు. పని పూర్తయ్యే వరకు ఇక్కడే ఉండాలంటూ మంజీరా గెస్ట్ హౌస్‌లో సదుపాయం కల్పించాలని చెప్పారు. ప్రతినిధుల బృందం దాదాపు వారం రోజుల పాటు మంజీరా గెస్ట్ హౌస్‌లో ఉండి ఎదురు చూశారు. కానీ హామీ అమలు చేయలేదు. ఆ తర్వాత వరంగల్‌లో నిర్వహించిన బహిరంగ సభలో కూడా నష్టపోయిన బీఈడీ అభ్యర్థులకు ఉద్యోగాలు ఇస్తామని కేసీఆర్ హామీ ఇచ్చారు. 2017 ఫిబ్రవరి 8వ తేదీన రాష్ట్ర హైకోర్టులో జస్టిస్ సంజయ్ కుమార్ నేతృత్వంలోని బెంచ్, 27 సెప్టెంబర్ 2022న హైకోర్టు ధర్మాసనం బీఈడీ అభ్యర్థులకు అనుకూలంగా తీర్పునిచ్చాయి. పిటిషనర్లకు ఉద్యోగాలు ఇవ్వాలని ఆదేశించింది. అయినా కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకోలేదు. తాజాగా ఈనెల 8వ తేదీన రాష్ట్ర హైకోర్టు డీఎస్సీ 2008 బాధితుల పట్ల సానుకూల నిర్ణయం తీసుకోవాలని గురువారం తెలంగాణ ప్రభుత్వానికి సూచించింది. ప్రస్తుతం ఖాళీల్లో వారిని భర్తీ చేయండి లేదా.. నష్టపోయిన బీఎడ్ అభ్యర్థులకు ఏపీలో మాదిరిగా కనీసం కాంట్రాక్ట్ పద్దతిలో అయినా ఉద్యోగాలు ఇవ్వండని ఆదేశించింది. ఏపీలో దాదాపు రెండున్నర సంవత్సరాల కింద డీఎస్సీ 2008 బాధితులకు కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగాలు ఇచ్చారు. తాజా తీర్పు ప్రకారం మరో 50 మందికి పోస్టింగ్స్ ఇచ్చారు. దాదాపు 15 సంవత్సరాలుగా న్యాయం కోసం ఎదురు చూస్తున్నామని.. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వమైనా తమకు న్యాయం చేయాలని అభ్యర్థులు కోరుతున్నారు.

## నేటి నుండి "సమతా కుంభ్-2024"

- సీఎం రేవంత్‌ను కలిసిన త్రిదండి చిన్నజీయర్
- సమతా కుంభ్-2024కు ప్రత్యేక ఆహ్వానం

హైదరాబాద్,ఫిబ్రవరి19 :ముచ్చింతల్‌లోని రామానుజ విగ్రహం, సమతా స్ఫూర్తిని చాటుతున్న తీరును విశదీకరించారు. ఈ దివ్య భవ్య కార్యక్రమానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హాజరవుతానని చిన్నజీయర్ స్వామీజీతో చెప్పడంతో భద్రతా ఏర్పాట్లను చేపట్టారు పోలీసు ఉన్నతాధికారులు.శంషాబాద్ మండలం ముచింతల్‌లో 20వ తేదీ నుండి 3మార్చి వరకు భగవద్ రామానుజుల "సమతా కుంభ్-2024" నిర్వహించనున్నారు. ఈ మహోత్సవానికి రావలసిందిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని శ్రీ శ్రీ శ్రీ చిన్న జీయర్ స్వామి, జీయర్ సంస్థల ముఖ్యులు ఎర్నేని రామారావులు కలసి ఆహ్వానించారు.సమతా కుంభ్ 2024 మహోత్సవాలకు విచ్చేయవలసిందిగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆహ్వానించారు శ్రీశ్రీశ్రీ త్రిదండి చినజీయర్. ఈ సందర్భంగా ఫిబ్రవరి 19న ఉదయం రేవంత్‌రెడ్డి నివాసానికి వెళ్లారు స్వామీజీ. ముఖ్యమంత్రికి మంగళాశాసనాలు అందించారు.శ్రీ రామానుజాచార్య-108 దివ్యదేశాల బ్రహ్మోత్సవాలకు విచ్చేసి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. జగదాచార్యులైన భగవత్ రామానుజుల జీవిత విశేషాలను ముఖ్యమంత్రికి వివరించారు. దీనిపై ముఖ్యమంత్రి స్పందిస్తూ.. తప్పకుండా ఈ కార్యక్రమానికి విచ్చేసి రామానుజుల దివ్య మూర్తిని దర్శించుకుంటా మన్నారు.సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లి పుష్ప గుచ్ఛం అందించారు త్రిదండి చిన్నజీయర్. దానికంటే ముందు స్వామీజీని సీఎం రేవంత్ మర్యాదకపూర్వకంగా స్వాగతం పలికారు. ఆ తరువాత కాసేపు ఆధ్యాత్మిక తత్వంతో ముచ్చటించుకున్నారు.

## మూసీ క్లీనింగ్ ప్రక్రియ త్వరగా పూర్తిచేయాలి

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించారు. మూసీ రివర్ బౌండరీస్ లొకేషన్ స్కెచ్ తో పాటు పలు వివరాలను సీఎంకు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా.. మూసీ అభివృద్ధి ప్రక్రియ వీలైనంత త్వరగా ప్రారంభించేందుకు కసరత్తు పూర్తి చేయాలని అధికారులకు సీఎం ఆదేశం ఇచ్చారు. ఇందుకోసం ముందుగా మూసీ క్లీనింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు సీఎం రేవంత్ రెడ్డి. నగరంలోని చారిత్రక కట్టడాలను కలుపుతూ ఉండేలా మూసీ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని సీఎం తెలిపారు. అధికారులకు పని విభజన చేసి.. మూసీ నదీ పరివాహక అభివృద్ధికి చర్యలు వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు.రివ్యూ అనంతరం.. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లారు. ఆయనతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు కూడా వెళ్లారు. కాంగ్రెస్ అధిష్టానం పెద్దలతో భేటీ కానున్నారు. త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల ఎంపిక, రాష్ట్రంలో కార్పొరేషన్ పదవుల భర్తీ, మంత్రివర్గ విస్తరణ తదితర అంశాలపై హైకమాండ్‌తో రేవంత్ చర్చించనున్నట్లు సమాచారం తెలుస్తోంది?.



# రాహుల్‌గాంధీ యాత్రలో పాల్గొనను



### అఖిలేశ్ యాదవ్ సంచలన ప్రకటన

న్యూఢిల్లీ,ఫిబ్రవరి19 : లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ విపక్ష ఇండియా కూటమి వరుస షాక్‌లతో ఉక్కిరిబిక్కిరి అవుతోంది. వరుసగా ఒక్కొక్క పార్టీలు కూటమిని వీడుతుండటం.. పలు పార్టీలు సీట్లపై తేల్చిచెప్పాలని నిలదీస్తుండటంతో కూటమి ఉనికి ప్రశ్నార్థకంగా మారుతోంది. ఇప్పటికే.. కూటమిలోని కీలక నేత నితీష్ కుమార్ బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమితో జత కట్టగా.. సీట్ల విషయంలో విభేదాలు తలెత్తడంతో బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కాంగ్రెస్ పార్టీపై ఫైర్ అయ్యారు. లోక్‌సభ ఎన్నికల్లో బెంగాల్ లో కాంగ్రెస్‌కు సీట్లు ఇవ్వబోమని ఒంటరిగా పోటీ చేస్తామని స్పష్టంచేశారు. అంతేకాకుండా.. జమ్మకశ్మీర్ మాజీ సీఎం ఫరూక్ అబ్దుల్లా కూడా పార్లమెంట్ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ ఒంటరిగా పోటీ చేస్తుందని ప్రకటించారు. కశ్మీర్‌లో తమకు ఏ పార్టీతో పొత్తు ఉండదని స్పష్టం చేశారు. కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆప్ కూడా కాంగ్రెస్ తో అంటిముట్టకుండానే వ్యవహరిస్తూ ఒక్కోచోట అభ్యర్థులను ప్రకటిస్తూ వస్తోంది.. పంజాబ్‌లోనూ కూటమితో సంబంధం లేకుండా ఒంటరిగా బరిలోకి దిగుతామని ఆప్ ఇప్పటికే ప్రకటించింది. ఈ క్రమంలోనే ఉత్తరప్రదేశ్‌లో కూటమితో సంబంధం లేకుండా 16 మంది అభ్యర్థులతో తొలి జాబితాను ప్రకటించిన సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్.. తాజాగా.. సంచలన వ్యాఖ్యలు చేసి ఇండియా కూటమిని మరోసారి ఇరకాటంలో పడేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన 'భారత్ జోడో న్యాయ్ యాత్ర' ఉత్తర ప్రదేశ్ లో కొనసాగుతోంది. ఈ తరుణంలో కాంగ్రెస్ 'భారత్ జోడో న్యాయ్ యాత్ర'లో సమాజ్‌వాదీ పార్టీ చేరడంపై ఆ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ కీలక ప్రకటన చేశారు. సీట్ల పంపకం జరిగితేనే యాత్రలో పాల్గొంటానని తేల్చి చెప్పారు. సీట్ల పంపకం ఇంకా ఖరారు కాలేదని.. ఖరారు అయితేనే పార్టీ చేపట్టిన యాత్రలో పాల్గొంటానని తెలిపారు. సోమవారం సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ మాట్లాడుతూ.. పొత్తుకు సంబంధించి ఇంకా చర్చలు కొనసాగుతున్నాయని, తమకు జాబితా అందిందని తెలిపారు. ఎంపీ సీట్లకు సంబంధించిన జాబితా కూడా ఇచ్చామని చెప్పారు. సీట్ల పంపకం ముగిసిన వెంటనే సమాజ్ వాదీ పార్టీ తమ న్యాయ యాత్రలో చేరుతుందని స్పష్టంచేశారు. కాగా.. అంతకుముందు అఖిలేష్ యాదవ్.. యూపీలోని 80 పార్లమెంట్ స్థానాల్లో 15 సీట్లను మాత్రమే కాంగ్రెస్ కు ఇచ్చేందుకు సుముఖంగా ఉన్నట్లు సమాచారం.. దీనిపై కాంగ్రెస్ నిర్ణయం తర్వాత.. తాను ఆలోచిస్తానని చెప్పినట్లు తెలుస్తోంది. ఇలా.. ఇండియా కూటమిలో.. ఒక్కో రాష్ట్రంలో ఒక్కోతీరులా పరిస్థితి మారిపోయింది.. కీలక పార్టీలన్నీ షాకిస్తుండటంతో ఇండియా కూటమి ఉనికి ప్రశ్నార్థకంగా మారుతుందా.. అన్న సందేహాలు కూడా కలుగుతుండటం.. చర్చనీయాంశంగా మారింది.

# మరోసారి ఈడీ విచారణకు కేజ్రీవాల్ డుమ్మా

న్యూఢిల్లీ,ఫిబ్రవరి19 : మనీలాండరింగ్ సంబంధించిన ఎక్సైజ్ పాలసీ కేసుకు సంబంధించి ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ముందు విచారణకు హాజరుకాబోరని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) వర్గాలు సోమవారం తెలిపాయి. ఈడీ సమన్లు చట్టవిరుద్ధమని, సమన్ల చెల్లుబాటు అంశం ప్రస్తుతం కోర్టులో ఉందని ఆప్ పేర్కొంది. పదేపదే సమన్లు పంపే బదులు ఈడీ కోర్టు నిర్ణయం కోసం వేచిచూడాలి' అని పార్టీ వర్గాలు తెలిపాయి. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ 2021-22 కేసులో అవకతవకలకు సంబంధించిన మనీలాండరింగ్ దర్యాప్తుకు సంబంధించి ఈడీ సమన్లను కేజ్రీవాల్ ఐదోసారి దాటవేశారు. దీంతో ఈడీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేజ్రీవాల్ ఫిబ్రవరి 17న వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టుకు హాజరయ్యారు. వర్చువల్ గా హాజరైన కేజ్రీవాల్ తాను కోర్టు ప్రొసీడింగ్స్ లో పాల్గొనాలని అనుకున్నానని, అయితే బడ్జెట్ సమావేశాల కారణంగా హాజరు కాలేకపోయానని కోర్టుకు తెలిపారు. అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ దివ్య మల్హోత్రా కేజ్రీవాల్ దాఖలు చేసిన మినహాయింపు పిటిషన్ను శనివారం అనుమతించారు. కోర్టులో హాజరు కోసం మార్చి 16, 2024 ను వాయిదా వేశారు. పీఎంఎల్ఏ సెక్షన్ 50కి అనుగుణంగా హాజరు కానందుకు క్రిమినల్ ప్రొసీజర్ కోడ్లోని సెక్షన్ 190 (1)(ఎ), 200, ఇండియన్ పీనల్ కోడ్లోని సెక్షన్ 174, ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (పీఎంఎల్ఏ) సెక్షన్ 63(4) కింద ఈడీ తాజాగా కేసు నమోదు చేసింది. మద్యం విధాన రూపకల్పన, ఖరారుకు ముందు జరిగిన సమావేశాలు, లంచం ఆరోపణలు వంటి అంశాలపై ఈ కేసులో కేజ్రీవాల్ వాం గ్మూలాన్ని నమోదు చేయాలని ఈడీ భావించింది.



2022లో గోవాలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆప్ నేత సంజయ్ సింగ్, ఆయన అనుచరుడు సర్వేష్ మిశ్రా పేర్లతో 2023 డిసెంబర్ 2న దాఖలు చేసిన ఆరో చార్జిషీట్లో ఈ విధానం ద్వారా వచ్చిన రూ.45 కోట్ల ముడుపులను ఆప్ దారి మళ్లించిందని ఈడీ ఆరోపించింది. ఈ కేసులో ఇప్పటికే ఇద్దరు ఆప్ సీనియర్ నేతలు మనీష్ సిసోడియా, సంజయ్ సింగ్ జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. అప్పటి ఢిల్లీ ఉపముఖ్యమంత్రిగా ఉన్న సిసోడియాను పలు దఫాలుగా విచారించిన అనంతరం ఫిబ్రవరి 26న సీబీఐ అరెస్టు చేసింది. అక్టోబర్ 5న రాజ్యసభ సభ్యుడైన సింగ్ ను ఈడీ అరెస్టు చేసింది. అయితే పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తుండటంతో మద్యం పాలసీ కేసు ఆప్ వర్గాల్లో ఆందోళన కలిగిస్తోంది.

# ఎన్నికల బాండ్ల విధానం వెనక ఎజెండా!

సుప్రీంకోర్టు తీర్పు తరువాత ఎన్నికల బాండ్ల విధానంపై దేశంలో చర్చ మరింత లోతుగా సాగుతోంది. దీని వెనక బిజెపి, దాని మాతృసంస్థ ఆర్ఎస్ఎస్ రహస్య ఎజెండా ఉందని పలువురు విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. సంపన్న కార్పొరేట్ కంపెనీల నుండి పెద్ద ఎత్తున విరాళాలు సేకరించి ఎన్నికల వ్యవస్థను తమకు అనుకూలంగా మలచుకోవడం, తమ కార్యక్రమాలకు పెద్ద ఎత్తున ధనాన్ని పోగు చేయడం అనే ఎజెండాలో భాగమే ఎన్నికల బాండ్ల వ్యవస్థ. పన్నులు ఎగ్గొట్టి, బ్యాంకులను దివాళా తీయిస్తున్న ఈ కార్పొరేట్ కంపెనీలు అధికారంలో ఉన్న పార్టీకీ విరాళాలు ఊరికే ఇవ్వవు. ఇచ్చి పుచ్చుకునే విధానం ఇది. కావాలనే ఈ కంపెనీలకు దోచిపెడితే అందులో కొంత అధికార పార్టీలకు దానం చేస్తారు. అందుకే సుప్రీంకోర్టు ఎన్నికల బాండ్ల విధానం క్విడ్‌ప్రోకోకు దారితీస్తుందని వాఖ్యానించింది. ప్రస్తుతం దేశంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులను సుప్రీం తీర్పు ప్రతిబింబించింది. 2018 నుండి ఎన్నికల బాండ్ల ద్వారా జాతీయ, ప్రాంతీయ పార్టీలకు రూ.16,437 కోట్ల విరాళాలు అందగా, అందులో రూ.10,117 కోట్లు బిజెపి ఖాతాలోకి వెళ్ళాయంటే ఈ విధానం ఎవరి కోసం వచ్చిందో అర్ధమవుతుంది. ఇప్పటి వరకు విక్రయించిన ఎన్నికల బాండ్ల వివరాలను మార్చి 6వ తేదీ నాటికి ఎన్నికల కమిషన్‌కు అందజేయాలని, ఎవరు, ఏ పార్టీకి ఎంత మొత్తంలో జమ చేశారనే వివరాలు మార్చి 13 నాటికి బహిరంగంగా ఉంచాలని ఎన్నికల సంఘాన్ని కోర్టు ఆదేశించింది. ఈ ఆదేశం అమలయితే పాలక బిజెపి లోగుట్టు మరింత రట్టు అవుతుంది. దేశంలోని రాజకీయ పార్టీలకు విరాళాలు అందించేందుకు 2017-18 బ్జడెట్‌లో అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. 2018 మార్చి 1 నుండి 10 వరకు మొదటి విడత బాండ్ల అమ్మకాలు ప్రారంభమయ్యాయి. జూన్ 29 నుండి ఇది పూర్తిస్థాయిలో అమలులోకి వచ్చింది. స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా వెయ్యి రూపాయల నుండి కోటి విలువ చేసే బాండ్లను విడుదల చేస్తుంది. ఎవరైనా ఈ బాండ్లను ఎంత మొత్తంలోనైనా కొని తమకు ఇష్టమైన పార్టీకి అందించవచ్చు. రిప్రజెంటేటివ్ ఆఫ్ పీపుల్స్ యాక్ట్ ప్రకారం నమోదైన రాజకీయ పార్టీలు ఈ బాండ్ల నుండి విరాళాలు పొందవచ్చు. ఈ బాండ్లను ప్రతి సంవత్సరం జనవరి, ఏప్రిల్, జులై, అక్టోబర్ నెలల్లో విడుదల చేస్తారు. లోక్‌సభ ఎన్నికల సమయంలో మరో 30 రోజులు అదనంగా అందుబాటులో ఉంచుతారు. ఈ ఏడు సంవత్సరాల్లో 30 సార్లు28వేల బాండ్లను విడుదల చేశారు. వాటి మొత్తం విలువ రూ.16,437 కోట్లు. తమకు ఇష్టమైన పార్టీకి నేరుగా విరాళం ఇవ్వొచ్చు కదా. ఈ బాండ్లను కొనడం, ఇవ్వడం ఎందుకనే సందేహం వస్తుంది. ఎవరి నుండి ఎంత మొత్తం విరాళాలు అందాయో ఆ వ్యక్తులు, సంస్థల పేర్లు ఎన్నికల సంఘానికి రాజకీయ పార్టీలు తెలిపే విధానం గతంలో వుండేది. దీనివల్ల పారదర్శకత లోపించిందని, అందుకు ఎన్నికల బాండ్లు పరిష్కారమని బిజెపి వాదించింది. అయితే ఈ విధానం ప్రకారం కొన్నవారి పేర్లు, తీసుకున్న పార్టీల పేర్లు ఎక్కడ నమోదు కావు. నల్లడబ్బును వెలికితీయడానికి రూ.500 నోట్లు రద్దు చేసి రూ.2,000 నోట్లను ప్రవేశపెట్టడం, పారదర్శకత చాటున ఎలక్టోరల్ బాండ్లు తెచ్చి రూ. వేల కోట్లను తమ ఖాతాల్లో వేసుకోవడం దీని ఉద్దేశం. ఎన్నికల బాండ్ల ప్రవాహానికి ఏ ఆటంకాలు లేకుండా ఉండేందుకు అనేక చట్టాలకు సవరణలు చేశారు. ఉదా: కంపెనీలు తమ రాజకీయ విరాళాల వివరాలను బ్యాలెన్స్ షీట్‌లో రాయాల్సిన అవసరం లేకుండా కంపెనీల చట్టానికి 2013లో సవరణలు తెచ్చింది. విదేశీ సంస్థలు కూడా విరాళాలు అందించేందుకు వీలుగా ఎఫ్‌సిఆర్ఎ చట్టానికి సవరణలు చేసింది. ఈ ఎన్నికల బాండ్ల పథకం అమలు కావాలంటే పార్లమెంట్ ఆమోదం కావాలి. రాజ్యసభలో బిజెపి కి పూర్తి మెజారిటీ లేదు. అందుకోసం దొడ్డిదారిన ఈ పథకాన్ని బ్జడెట్‌లో మనీ బిల్‌గా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి రాజ్యసభ ఆమోదం అవసరం లేకుండా ఆమోదించుకున్నారు. సేవా దృక్పథంతో నడిచే అనేక స్వచ్ఛంద సంస్థలు బిజెపి పాలనా కాలంలో మూతబడ్డాయి. ఈ సంస్థలపై తనిఖీలు, వేధింపులు, దుష్ప్రచారాలు పెరిగాయి. ఇప్పటి వరకు అమ్మిన ఎన్నికల బాండ్లలో కోటి రూపాయల విలువ చేసే బాండ్లు 54 శాతం, పది లక్షల బాండ్లు 41 శాతంగా ఉన్నాయి. ఇందులో అత్యధికం బిజెపి ఖాతాలోకి చేరాయి. అధికారంలో ఎవరుంటే వారి ఖాతాల్లోకి ఈ ఎన్నికల బాండ్లు వెళతాయి. మన రాష్ట్రంలో తెలుగుదేశం, వైసిపిలకు అందిన ఈ విరాళాలు అధికారాన్ని బట్టి అందాయి. ఇక, ఈ విదానం ప్రజాస్వామ్యాన్ని కూడా ప్రమాదంలో పడేసింది. ప్రజాస్వామ్యానికి పునాది ప్రజాభిప్రాయం. అందుకే ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజల వలన పాలించేది ప్రజాస్వామ్యం అన్నారు. ఈ పక్రియ ఎన్నికల ద్వారా జరుగుతుంది. ఎన్నికల్లో రాజకీయ పార్టీలు తాము చేసే పనుల ద్వారా, ఎన్నికల సమయంలో ప్రకటించే ప్రణాళికల ద్వారా ప్రజాభిప్రాయాన్ని తమవైపు ఆకర్షిస్తారు. అయితే పాలక పార్టీలు ఎప్పుడూ ప్రజలను, వారి అభిప్రాయాలను గౌరవించడం, ప్రజలకు తాము సేవకులమనే విషయాలను చాలాకాలం క్రితమే మరచిపోయారు. అందుకే ఎన్నికలంటే డబ్బులు పెట్టి ఓట్లు కొనడంగా మార్చివేశారు. ముఖ్యంగా సరళీకరణ విధానాలు అమలులోకి వచ్చిన తర్వాత ప్రజలు పోరాడి సాధించుకున్న ప్రజాస్వామ్య వ్యవస్థ తీవ్ర ప్రమాదంలో పడింది. డబ్బున్నవారిదే ఎన్నికలాగా మారింది. ఎన్నికల ముందు నోట్ల కట్టలతో పార్టీల చుట్టూ తిరిగి ఏదో పార్టీలో సీటు సంపాదించుకోవడం, గెలిచిన తర్వాత అధికారంలో ఏ పార్టీ వుంటే ఆ పార్టీలో చేరడం ఇటీవల సర్వసాధారణమైంది. ఎన్నికల బాండ్ల విధానం ఈ పరిస్థితిని మరింతగా దిగజార్చింది. నల్లడబ్బు గుట్టలు గుట్టలుగా ఈ బాండ్ల రూపంలో పాలక పార్టీల ఖాతాల్లోకి వెళుంది. ఈ డబ్బుతో ఓట్లను కొనడం అనేక రెట్లు పెరిగింది. ప్రజల చేత కాకుండా డబ్బు చేత ఎన్నుకోబడడంగా మారింది. చట్టసభల్లో బిల్లులు, విధాన నిర్ణయాల్లో ఎంఎల్ఏ, ఎంపీల పాత్ర కుదించుకు పోయింది. అధినేత మాటలే సిద్ధాంతాలుగా, ఏ పూటకు ఏది లాభం అనుకుంటే అదే విధానంగా మారిపోయింది.

# ఉత్పత్తుల గురించి ఉన్నది ఉన్నట్టు చెప్పే డిజిటల్ సామాజిక కార్యకర్త

హైదరాబాద్-ఫిబ్రవరి 19

యూట్యూబ్‌లో వీడియోలు పెడితే ఎంత వస్తుంది? ఎవరికి ఎంత వస్తుందో తెలియదు కానీ. నితిష్ రాజ్‌పుత్ నెలకు 25 లక్షలు సంవత్సరానికి మూడు కోట్లు వస్తాయి. సామాజిక అంశాల పై విస్తృత సమాచారం అందిస్తూ అతడు చేసే వీడియోల వల్లే ఈ ఆదాయం. వ్యాపార వాణిజ్య సంస్థలు తమ బ్రాండ్ పేరు కోసం పెద్ద పెద్ద సెలబ్రిటీలతో ఎలా యాడ్స్ చేయిస్తాయో నితిష్ రాజ్‌పుత్ తన 30 నిమిషాల వీడియోలో వాటి గురించి వివరిస్తాడు. ఎలాగైతే ఆల్కహాల్ కంపెనీలు తమ బ్రాండ్ ప్రచారం కోసం మంచి నీళ్ళు, మ్యూజిక్ సీడీలను తమ బ్రాండ్‌తో యాడ్స్ చేస్తాయో... పాన్ మసాలా కంపెనీలు కూడా అదే దారిలో సినిమా స్టార్స్‌ను పెట్టి లాఘవంగా 'ఇలాచీ', 'గులాబ్' అంటూ దొంగ యాడ్స్ చేస్తాయని వివరిస్తాడు. అమ్మేది మాత్రం పొగాకు ఉత్పత్తులనే అని తెలుపుతాడు. అంతేకాదు పొగాకు ఉత్పత్తుల్లో నేరుగా ప్రభుత్వం ఎలా భాగస్వామ్యం అయి ఉందో కూడా చెప్తాడు. ఇంత సవివరంగా మెయిన్ స్ట్రీమ్ మీడియా దాదాపుగా రాయదు. అందుకే నితిష్ రాజ్‌పుత్ వీడియోలకు అంత డిమాండ్. అన్ని వైపుల సమాచారంనితిష్ రాజ్‌పుత్ 2020లో తన పేరు మీద 'నితిష్ రాజ్‌పుత్ యూట్యూబ్ చానెల్'ను మొదలుపెట్టాడు. అందులో తనే మాట్లాడుతుంటాడు. ఏం మాట్లాడతాడు? ఒరిస్సాలో ట్రైన్ యాక్సిడెంట్‌కు కారణాలేమిటి? మణిపూర్‌లో ఏం జరుగుతోంది? ఖలిస్తాన్ ఉద్యమంలో వాస్తవం ఎంత? తాలిబన్‌లంటే ఎవరు? క్రెడిట్ కార్డ్స్‌లో మోసం ఎలా జరుగుతుంది... ఇలాంటి అంశాలతో వీడియోలు చేస్తాడు.




అయితే ఇవి పైపైన చేసే వీడియోలు కాదు. దాదాపు పరిశోధనాత్మక జర్నలిజం స్థాయిలో ఉంటాయి. తీసుకున్న అంశంలో ఏదో ఒక పక్షం వహించకుండా అన్ని పక్షాల వైపు నుంచి సమాచారాన్ని రాసి పోస్ట్ చేస్తాడు. అంతే కాదు చరిత్రలో జరిగిపోయిన కొన్ని ఘటనలను కూడా వివరిస్తాడు. ఉదాహరణకు ఇజ్రాయిల్- పాలస్తీనాల మధ్య గొడవ. ఇలా ఒకటనేముంది మ్యూచువల్ ఫండ్స్ దగ్గరి నుంచి స్టాక్ మార్కెట్ పాఠాల వరకూ అన్నీ చెబుతాడు. అందుకే రెండేళ్ల కాలంలోనే అనూహ్యమైన విజయం సాధించాడు. ఉత్తరప్రదేశ్ కుర్రాడునితిష్ రాజ్‌పుత్ ఉత్తర ప్రదేశ్‌లోని సుల్తాన్‌పూర్ అనే చిన్న ఊళ్లో పుట్టాడు. ఇప్పుడు అతనికి 33 ఏళ్లు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో బి.టెక్. చేసి ఐ.టి. కంపెనీల్లో పని చేశాడు. కాని తనకంటూ ఒక సొంత అస్తిత్వం, ఆర్థిక అంతస్తు ఉండాలని ఆశించి 2020లో వీడియో చానల్ ప్రారంభించాడు. సగటు మనిషికి నిత్యం కనిపించే విషయాలే లోతుగా తెలియచేయడం అతడు ఎంచుకున్న ఫార్ములా. ఉదాహరణకు బిట్‌కాయిన్ కథా కమామిషు ఏమిటి అనే వీడియో చూస్తే దాని గురించి మనకు దాదాపుగా ఓ సమగ్ర అవగాహన వస్తుంది. ఎయిర్‌పోర్ట్‌లు ఎలా ఆదాయం గడిస్తాయి అనేది అతని మరో వీడియో. బాలీవుడ్‌లో భారీ సినిమాలు ఎ÷-లాప్ అయినా డబ్బులెందుకు వస్తున్నాయి అనేది మరో వీడియో. స్పష్టంగా, డేటా విజువల్స్‌తో మంచి ఎడిటింగ్‌తో అతను ధారగా చెప్పుకుపోతాడు. 50 లక్షల ఫాలోయెర్లునితిష్ రాజ్‌పుత్ యూట్యూబ్ చానల్‌కు 35 లక్షల మంది సబ్స్క్రయిబర్లు ఉన్నారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టా ఇవన్నీ కలిపి మొత్తం 50 లక్షల మంది అతణ్ణి ఫాలో అవుతున్నారు. నితిష్ రాజ్‌పుత్ యూట్యూబ్‌లో ఇప్పటి వరకూ చేసిన వీడియోలకు 25 కోట్ల వ్యూస్ వచ్చాయి. ఈ వీడియోల్లో యాడ్స్ ప్లే అవుతాయి కనుక యూట్యూబ్ నుంచి అలాగే ప్రాడెక్ట్స్ ప్రమోషన్ వల్ల నెలకు అతడు 25 లక్షలు సంపాదిస్తున్నాడు. సంవత్సరానికి 3 కోట్ల ఆదాయం గడిస్తున్నాడు. రెండేళ్లల్లో సాధించిన విజయం అంటే ఆశ్చర్యమే.

# బ్రూనో బలిదానం వృథా కారాదు!

హైదరాబాద్-ఫిబ్రవరి 19

సైన్స్ ఎప్పుడూ వాస్తవాలపై ఆధారపడి పని చేస్తుంది. మతం నమ్మకాల ఆధారంగా మనుగడ సాగిస్తుంది. మధ్య యుగం వరకు మతం ప్రపంచ వ్యాప్తంగా తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. మతాల పేరుతో వివిధ వర్గాల వారు తీవ్రంగా ఘర్షణ పడ్డారు. మతాధిపతులు రాజులను సైతం నియంత్రణ చేసేవారు. 15వ శతాబ్దంలో యూరప్‌లో అనేక మంది శాస్త్రవేత్తలు మత భావనలకు విభిన్నమైన ప్రతి పాదనలు సిద్ధం చేశారు. ఇందుకు తగిన రుజువులను కూడా చూపించారు. ఇందులో గెలిలియో, బ్రూనో, కోపర్నికస్ అగ్రగణ్యులు. ఈ క్రమంలో వీరు మతవాదుల నుంచి ఎదురు దాడిని ఎదుర్కొన్నారు. గెలీలియో జైలు శిక్ష అనుభవించగా, బ్రూనో ఏకంగా దారుణంగా హత్యకు గురయ్యాడు. మత గ్రంథాలలో చెప్పిన విషయాలకు విరుద్ధమైన సూర్యకేంద్ర సిద్ధాంతాన్ని సమర్ధించినందుకు క్రైస్తవ మత పెద్దలు బ్రూనోను సజీవ దహనం చేశారు. ఆయన కూడా క్రైస్తవ సన్యాసే కానీ క్రైస్తవ పెద్దలు ఆమో దించిన భూకేంద్ర సిద్ధాంతాన్ని నమ్మలేదు. ప్రతి నక్షత్రం చుట్టూ గ్రహాలు తిరుగుతాయని, ఈ భూమి లాంటి భూములు విశ్వంలో ఇంకెన్నో ఉంటాయని చెప్పాడు. విశ్వం అనంతం అన్నాడు. 1548లో ఇటలీలో జన్మించిన బ్రూనో కోపర్నికస్ సిద్ధాంతానికి ఆకర్షితుడైనాడు. 1572లో బ్రూనో మత గురువుగా వున్నప్పటికీ, సూర్య కేంద్ర సిద్ధాంతాన్ని ప్రచారం చేయడం మొదలు పెట్టాడు. దీనిపై మరింత పరిశీలనలను, పరిశోధనలను చేసి మరిన్ని అదనపు అంశాలను చేర్చి అనంత విశ్వ సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు.



బ్రూనో ప్రతిపాదనలు మత విశ్వాసాలకు విరుద్ధమైనవని మత బోధకులు భావించి, బ్రూనోపై 131 అభియోగాలను మోపి 1591లో కేసును నమోదు చేశారు. 1593లో బ్రూనోను గాలి, వెలుతురు చొరబడని ఒక కారాగృహంలో బంధించి ఎన్నో హింసలకు గురిచేశారు. ఈ కారాగారంలో బ్రూనో సుమారు ఏడు సంవత్సరాలకు పైగా వున్నాడు. ప్రతి రోజూ మత గురువుల నుంచి బ్రూనోకు వర్తమానం వచ్చేది. దాని సారాంశం బ్రూనో తన ప్రతిపాదనలు తప్పని ఒప్పుకోవడం, సూర్య కేంద్ర సిద్ధాంతాన్ని ఖండించడం, తాను ప్రచారం చేసిన అంశాలు తప్పని బహిరంగంగా ఒప్పుకోవడం. అయితే ప్రతి రోజూ బ్రూనో ఈ ప్రతిపాదనలు తిరస్కరించేవాడు. చివరకు బ్రూనోను మత ద్రోహిగా, సైతానుగా, రెచ్చగొట్టే ఉపన్యాసకుడుగా, మతానికి పరమ శత్రువుగా ప్రకటించి, ఒక్క రక్తం బొట్టు నష్టపోకుండా అగ్నికి ఆహుతి చెయ్యాలన్న మరణ శిక్షకు ఆదేశాలు జారీ చేశారు. 1600 ఫిబ్రవరి 17 మత పెద్దల ఆదేశాల మేరకు బ్రూనోను ఇనుప సంకెళ్ళతో బంధించి, పెదరెక్కలు విరిచికట్టి, నరకయాతన చూపించి, సజీవ దహనం చేశారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన ఈ రోజులలో కూడా మతోన్మాదులు సైన్స్ వాదులపై దాడులు చేస్తున్నారు. ఎవరు ఏం తినాలి, ఏ దుస్తులు వేసుకోవాలి అనే విషయాలపై కూడా ఆంక్షలు పెడుతున్నారు. మరోవైపు మూఢ నమ్మకాలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఇటువంటి సంక్లిష్ట పరిస్థితుల్లో బ్రూనో వంటి త్యాగధనుల స్ఫూర్తితో నేటి సైన్స్‌వాదులు పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ఎన్నికల తరువాత షర్మిల పరిస్థితి ఏమిటి?

హైదరాబాద్-ఫిబ్రవరి 19



ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియమితులయ్యాక, తెలంగాణ కోడలి అవతారం నుంచి వైఎస్ కూతురి అవతారంలోకి మారారు వైఎస్ షర్మిల. కాంగ్రెస్ నేతగా కన్నా, జగనన్న సోదరిగా ఎక్కువ ప్రసంగాలు ఇస్తున్నారు. కుటుంబ గొడవలు అన్నీ రోడ్డు మీదకు తెచ్చారు. జనాలకు క్లారిటీ షర్మిలనే ఇచ్చారు. ఆస్తి గొడవల నేపథ్యంలో అన్న చె÷-లలెలు చెరో వైపు వున్నారని. కానీ ఇక్కడ ఆడబిడ్డ అయినా కూడా షర్మిలకు ఎందుకో రావాల్సిన సింపతీ రావడం లేదు. బహుశా ఆమె తనంతట తాను జనాల్లోకి వచ్చి, రాజకీయాలు మాట్లాడకుండా, అన్న తనకు అన్యాయం చేసారు అని మొరపెట్టుకుని వుంటే అది వేరేగా వుండేది. జగన్ ను జైల్లో పెట్టిన కాంగ్రెస్ లో చేరి, అన్న పాలన మీద రాళ్లేయడం వల్ల షర్మిల అనుకున్న లక్ష్యాన్ని చేరలేకపోతున్నారు. మొదటి మూడు రోజుల్లో జరిగిన హడావుడి రాను రాను పర్సనల్ గొడవగా మారిపోయింది. షర్మిల స్పీచ్ లు జనాలు తప్పట్లు కొట్టడంతో సరిపోతోంది. ఒక్క నాయకుడు షర్మిలను నమ్ముకుని కాంగ్రెస్ లో చేరింది లేదు. వైకాపా వదిలితే తేదేపాలో చేరుతున్నారు, భాజపాలో చేరుతున్నారు తప్ప కాంగ్రెస్ లో కాదు. సరే ఎన్నికలు వస్తాయి. షర్మిలను తోడు తీసుకుని చంద్రబాబు యుద్ధం చేసి జగన్ మీద గెలవచ్చు. గెలవకపోవచ్చు. గెలవకపోతే ఇక కాంగ్రెస్ పార్టీ అనేది మళ్లీ జనాలు మరిచిపోతారు. షర్మిల రాకముందు ఎలా వుందో అలా అయిపోతుంది. అప్పుడు షర్మిల పరిస్థితి ఏమిటి? లేదా చంద్రబాబు గెలిచారు అనుకుందాం. అప్పుడు మాత్రం షర్మిల చేసేది ఏముంటుంది? వైకాపాలో మిగిలినవారు ఏమన్నా నేరుగా వెళ్లి కాంగ్రెస్ లో కలిసిపోతారా? కాదు కదా? మరింక అప్పుడు మాత్రం షర్మిల చేసేది ఏముంటుంది? నా వల్లే కేసీఆర్ ఓడారు అని తెలంగాణలో చెప్పుకున్నట్లు ఆంధ్రలో కూడా ఒకటి రెండు సార్లు చెప్పడానికి మినహా మరెందుకు వుండదు. కాదూ అంటే కాంగ్రెస్ అధిష్టానాన్ని మంచి చేసుకుని, కర్ణాటక, తెలంగాణలో ఏవైనా పనులు జరిపించుకోవచ్చు. కానీ ఇక్కడో సమస్య వుంది. ఎప్పుడు ఎన్నికలు జరిగినా, ఓడిపోయిన తరువాత సింపుల్‌గా పిసిసి అధ్యక్షులను తీసి పక్కన పెట్టడం అన్నది కాంగ్రెస్ కు అలవాటు. అది గమనించి షర్మిల ముందుకు వెళ్లాల్సి వుంటుంది.

# పత్తి కొనుగోళ్ళను కొనసాగించాలి

## కాటన్ కార్పొరేషన్‌ను కోరిన మంత్రి తుమ్మల



హైదరాబాద్,ఫిబ్రవరి19 : తెలంగాణలో పత్తి కొనుగోళ్ళను కొనసాగించాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్?ను కోరారు. ఈ వాన కాలంలో తెలంగాణ రాష్ట్రంలో మొత్తము 44.92 లక్షల ఎకరాలలో పత్తి సాగు చేశారని.. 25.02 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి రాగలదని అంచనా వేసినట్లు చెప్పారు. తదనుగుణంగా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో 285 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 8569.13 కోట్లు వెచ్చించి.. 12.31 లక్షల మెట్రిక్ టన్నుల పత్తిని దాదాపు 5,36,292 రైతుల వద్ద నుండి సేకరించినట్లు తెలిపారు. ప్రైవేట్ ట్రేడర్స్ ద్వారా మరో 4.97 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించారన్నారు. అయితే ఇంకా కొన్ని జిల్లాలలో పత్తి మూడవసారి ఏరివేత దశలో ఉండగా.. కొన్ని ప్రాంతాలలో రైతుల వద్ద మొదట మరియు రెండవసారి తీసిన పత్తి మొత్తం కలిపి దాదాపు 71 లక్షల క్వింటాల వరకు ఉంటుందని అంచనా వేశారు. గత 15 రోజులుగా ప్రపంచ మార్కెట్లో కూడ పత్తికి డిమాండ్ పెరిగిన సందర్భాన్ని గుర్తు చేస్తూ.. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కూడా కొనుగోళ్లను నిరాటంకంగా మరియు వేగవంతముగా కొనసాగించాలని మంత్రి కోరారు. సీసీఐ సందర్భములో కొనుగోళ్ల నుంచి తప్పుకుంటే మార్కెట్ లో ధరలు తగ్గే ప్రమాదము ఉందని.. ఇది రాష్ట్ర ప్రభుత్వానికి మరియు పత్తి రైతులకు ఆహ్వానించదగ్గ పరిణామం కాదని తెలిపారు. ఒకవేళ ఒకటి రెండు సందర్భాలలో పత్తి నాణ్యత ప్రమాణాలకు తగట్టుగా రాని ఎడల సీసీఐ ప్రమాణాల ప్రకారం ధరలు నిర్ణయించి కొనుగోలు చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం తరుపున విజ్ఞప్తి చేశారు.

# ఎలక్ట్రిక్ వాహనదారులకు గుడ్ న్యూస్

## హైవేలపై అందుబాటులోకి రానున్న చార్జింగ్ స్టేషన్లు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి19 : ఎలక్ట్రిక్ వాహనాల విషయంలో వినియోగదారులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య బ్యాటరీ చార్జింగ్. బ్యాటరీ ఫుల్ చార్జ్ అవడానికి అధిక సమయం పడుతుండటం.. బయటకు వెళ్తే.. ఆకస్మాత్తుగా చార్జింగ్ అయిపోతే అక్కడే పెట్టుకునే అవకాశం లేకపోవడం. దీంతో వారు దూర ప్రయాణాలకు ఈ వాహనాలను వినియోగించడం లేదు. ఈ క్రమంలో పెట్రోల్ బంకులు ఉన్నట్లు ఈవీ చార్జింగ్ స్టేషన్లు అందుబా టులోకి వస్తే గానీ సమస్యకు పరిష్కారం రాదు. ఈ క్రమంలో ప్రముఖ కార్ల తయారీ సంస్థ హ్యూందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ దీనిపై ఫోకస్ పెట్టింది. పెట్రోల్ బంకులు ఉన్నట్లుగానే చార్జింగ్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. మన దేశంలోని ప్రధాన నగరాలతో పాటు హైవే లపై తన అల్ట్రా-హై స్పీడ్ పబ్లిక్ ఈవీ ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను మరింతగా విస్తరిస్తున్నట్లు పేర్కొంది. హ్యూందాయ్ ఇప్పటి వరకూ మొత్తం పదకొండు అల్ట్రా-ఫాస్ట్ ఛార్జింగ్ స్టేషన్‌లను కలిగి ఉంది. ప్రతి ఒక్క స్టేషన్లో మూడు ఛార్జింగ్ పాయింట్‌లు ఉన్నాయి. ఎలక్ట్రిక్‌వాహనదారుల ఆందోళనను తగ్గిస్తూ నగరంలోప్రయాణంతో పాటుహైవేలపై ప్రయాణానికి అనువుగా మార్చింది. హ్యూందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జే వాన్‌ర్యూ మాట్లాడుతూ తమ సంస్థను తాము ఎల్లప్పుడూ కొత్త బెంచ్‌మార్క్‌లను రూపొందించడానికి, పరిశ్రమను ఉదాహరణగా నడిపించడానికి ప్రయత్నిస్తున్నామని చెప్పారు. 'ప్రోగ్రెస్ ఫర్ హ్యూమానిటీ' అనే మా గ్లోబల్ విజన్‌తో సమలేఖనం చేయబడిన హ్యూందాయ్ తన కస్టమర్ అవసరాలన్నింటినీ తీర్చడానికి ఎల్లప్పుడూ కృషి చేస్తోంది. సం పూర్ణ ఎలక్ట్రిక్ వాహన పర్యావరణ వ్యవస్థను రూపొందించడంపై భారత ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా, హ్యూందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ కస్టమర్ ఈవీ యాజమాన్య అనుభవాన్ని మెరుగుపరచడానికి కట్టుబడి ఉందని చెప్పారు. అందులో భాగంగానే తమ అల్ట్రా-ఫాస్ట్ ఛార్జి ంగ్ స్టేషన్‌లను 11 స్థానాలకు విస్తరించామని వివరించారు. ఈ ఛార్జింగ్ స్టేషన్లు వ్యూహాత్మకంగా ముంబై, పూణే బెంగళూరు వంటి నగరాలు, అలాగే ఢిల్లీ-చండీగఢ్, ముంబై-సూరత్ వంటి ప్రధాన రహదారుల వెంట ఏర్పాటు చేశారు. ఆయా స్టేషన్లలో కేవలం హ్యూందాయ్ వాహనాలకే కాక నాన్-హ్యూందాయ్ ఈవీ యజమానులకు కూడా రెండు గంటలపాటు చార్జింగ్ పెట్టుకునే అవకాశం ఇస్తారు. ఆయా స్టేషన్ల వద్దే కాఫీ షాపుల వంటి అదనపు సౌకర్యాలుఉన్నాయి. హ్యూందాయ్ అల్ట్రా-ఫాస్ట్ ఛార్జర్‌లు శీఘ్ర ఛార్జింగ్ అనుభవాన్ని అందిస్తాయి. ప్రత్యేకించి హ్యూందాయ్ ఐయని క్5వంటి మోడళ్లకు ఇది కేవలం 21 నిమిషాల్లో 10 నుంచి 80 శాతం వరకు ఛార్జ్ చేస్తుంది.

prajamantalau daily pages (20-02-24)r_times of varha main (13-2).qxd 2/20/2024 12:33 AM Page 4



## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి

### పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్



**కోరుట్ల ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కోరుట్ల మండలంలోని యూసఫ్ నగర్, ఐలాపూర్, ధర్మారం, తిమ్మయ్యపల్లి, పైడిమడుగు,జోగిన్ పల్లి,చిన్న మెట్ పల్లి, మోహన్ రావుపేట, గుమ్లాపూర్, వెంకటాపూర్, మాదాపూర్, సంగే, నాగులపేట్ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు 4,605,336 (నలపై ఆరు లక్షల ఐదువేల మూడువందల ముప్పై ఆరు) రూపాయల విలువగల చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీపీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఆదర్శం 'గుడికందుల ప్రదీప్'



**రాయికల్ ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):** రాయికల్ మండలం చెర్ల కొండాపూర్ గ్రామానికి చెందిన గుడికందుల ప్రదీప్ మధ్యతరగతి పేద కుటుంబానికి చెందిన గుడికందుల ప్రదీప్ చిన్నప్పటి నుండే వివేక నంద స్వామి కథలు చదివి అయన స్ఫూర్తితో ముందుకు సాగే వాడు ఎదో సాధించాలి అనే తపనతో పట్టుదలతో చదివి మహాత్మా గాంధీ యునివర్సిటీ లో బ్యాచిలర్ అప్ ఫిజికల్ ఎడ్యుకేషన్ విద్యను చదివి ప్రస్తుతం ఉస్మానియా యునివర్సిటీ లో ప్రస్తుతం మాస్టర్ ఆప్ ఫిజికల్ ఎడ్యుకేషన్ చేస్తున్నాడు. మర్షర్ ఆర్ట్ లో కఠోర శ్రమతో గ్రీన్ బెల్ట్ సాధించారు. ఆల్ ఇండియా యునివర్సి టీ చండీఘర్ లో క్వన్ కి డో అనే మార్షల్ ఆర్ట్ ను ఉస్మానియా తరుపున ప్రదర్శించి అక్కడ నిర్వహుకుల మెప్పించారు. గత సంవత్సరం ప్రభుత్వం నిర్వహించిన పరీక్షలలో మంచి మార్కులు సాధించి ఇంటర్వూలో అధికారులను మన్ననలు పొంది గురుకుల ఫిజికల్ డైరెక్టర్ ఉద్యోగం సాధించాడు, ఇటీవల తెలంగాణ క్రీడా శాఖ రాష్ట్ర స్థాయి అధికారులు ప్రదీప్ కు ఉద్యోగ నియామక పత్రం అందజేశారు .చిన్నప్పటి నుండి సామాజిక సేవలో ముందు ఉంటూ అనేక సేవ కార్యక్రమాలు చేసే ప్రదీప్ కరోన సమయంలో ఇంటి వారే దగ్గరకు రావాలంటే భయపడ్డ ఆ రోజులలో కరోనా తో మరణించిన మరియు అనాథ శవాలకు అంత క్రియలు చేశారు, దాంతో పాటు ఇప్పటికి తొమ్మది సార్లు రక్తదానం చెయ్యగా దాదాపు వెయ్యి మంది రోగులకు ప్లేట్ లెట్స్ .రక్తం దానం చేపించారు ఒకవైపు సామాజిక సేవలో మరోవైపు విద్యను సమర్ధవంతంగా రాణించి ఉద్యోగం పొందిన ప్రదీప్ నేటి యువతకు స్ఫూర్తిగా నిలిచారు.

## గుట్రాజ్ పల్లెలో ఛత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ

**జగిత్యాల ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):**



జగిత్యాల రూరల్ మండలము గుట్రాజ్ పల్లె గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తో కలిసి పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా. బోగ శ్రావణి. ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ యూత్ సభ్యులు మరియు విగ్రహ ఆవిష్కరణ కమిటీ సభ్యులు, మహిళలు గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**జగిత్యాల ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):** జగిత్యాల మండలంలోని హబ్సీపూర్ గ్రామంలో సోమవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో వయో వృద్ధులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణ తేజ గ్రామంలోని వయో వృద్ధులకు, వికలాంగులకు పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్టు విరాజిత, వేణుగోపాల్, ఎ.ఎన్.ఎం. సులోచన, ఆశా సుజాత తదితరులు పాల్గొన్నారు.

## యువతకు స్ఫూర్తి ప్రధాత ఛత్రపతి శివాజీ మహరాజ్

**రాయికల్ ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):**



యువతకి స్ఫూర్తి ప్రదాత శివాజీ అని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలో శివాజీ మహరాజ్ జయంతిలో పాల్గొన్నారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ.... శివాజీ మహరాజ్ అణగారిన అట్టడుగు వర్గాల అభ్యున్నతికి పాటు పడడంతో పాటు తల్లిని ఏ విధంగా గౌరవించాలో ఆచరించి చూపారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ అధ్యక్షుడు రమేష్ జగిత్యాల నియోజకవర్గం యూత్ సెక్రెటరీ కొయ్యడి మహిపాల్ ఎద్దండి దివాకర్ పొన్నం శ్రీకాంత్, గోపి, రాజారెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఒక బిసి బిడ్డను ఓడించి మరో బిసి బిడ్డను ఓడించేందుకు కుట్రనా?

### మీ స్థాయికి చిల్లర రాజకీయాలు తగవు

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ బోగ శ్రావణి ప్రవీణ్



**జగిత్యాల ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):** నాలుగున్నర దశాబ్దాల రాజకీయ జీవితం గడిచిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి రాజకీయ దాహం తీరకపోవడం దురదృష్టకరమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ బోగ శ్రావణి ప్రవీణ్. అన్నారు. జగిత్యాల పట్టణంలోని స్థానిక కమల నిలయంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా డాక్టర్ శ్రావణి మాట్లాడుతూ ఎంపీగా పోటీ చేస్తున్న సందర్బంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవలే ఒకరిని గెలిపించడానికి బిసి ఆడ బిడ్డను ఓడించిన జీవన్ రెడ్డి, మళ్ళీ మరో బిసి బిడ్డను ఓడించేందుకు కంకణం కట్టుకున్నారా అని ప్రశ్నించారు. సుధీర్ఘ కాలంగా రాజకీయాల్లో ఉన్న జీవన్ రెడ్డి అర్వింద్ తో అభివృద్ధిలో పోటీ పడాలి. వ్యక్తులను ధైర్యంగా ఎదుర్కోవాలి తప్ప, మా పార్టీలో సస్పెండ్ అయిన వారితో దిష్టి బొమ్మ దహనం చేయించడం, పంప్లెట్లు పంచడం, మా పార్టీ కార్యకర్తలపై కేసులు పెట్టవద్దని మీ కుటుంబీకులు అండగా నిలవడం సరికాదన్నారు. దశాబ్దాల రాజకీయ జీవితం లో అనేక పదవులు అనుభవించిన మీరు యావర్ రోడ్ విస్తరణ ఎందుకు చేయలేదు? మ్యాంగో మార్కెట్ దుస్థితికి కారకులు ఎవరు? పసుపు, చేరుకు రైతులకు చేసింది ఏంటో చిత్తశుద్ధితో గమనించాలని హితవు పలికారు. మీరు గెలవడం కోసం, మీ కొడుకు వయసున్న అర్వింద్ అన్నకు టికెట్ రాకుండా చేయడం మీ కుటిల బుద్ధికి నిదర్శనంగా భావిస్తున్నామన్నారు. అర్వింద్ కు అహంకారం అంటూ ప్రచారం చేస్తున్నారని ఎక్కడ అర్వింద్ అహంకారం కనిపించిందో చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో కాంగ్రెస్ వచ్చేది లేదు, ప్రపంచ దేశాల్లో మోదీ మానియా కొనసాగుతుందని, ఎంపీగా పోటీ చేసి మీరు చేసేది ఏముందని ప్రశ్నించారు. మీ స్థాయి కి ఇలాంటి చిల్లర రాజకీయాలు తగవని, ఎమ్మెల్సీ గానే కొనసాగుతూ ప్రజా సేవలో ఉండండి తప్ప, బిసి బిడ్డను ఒడించేందుకు చిల్లర, కుటిల రాజకీయ కుట్రలు చేయవద్దని జీవన్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ అధ్యక్షులు రంగు గోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు అనుమల్ల కృష్ణ హరి, జిల్లా కోశాధికారి సుంకట దశరథ్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి భూమి రమణ, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కొక్కు గంగాధర్, జగిత్యాల రూరల్ మండల అధ్యక్షులు నలవాల తిరుపతి, అర్బన్ మండల అధ్యక్షుడు రామ్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దెల గంగరాజాం, పట్టణ ప్రధాన కార్యదర్శులు ఆముద రాజు, సిరికొండ రాజన్న, పవన్ సింగ్, మమత, మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## వెలవెలబోతున్న ఆటోలు

- బ్రతుకు భారమైన ఆటోవాలాలు
- తమకు దారి చూపాలని వినతి



**రాయికల్ ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):** రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీలో మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టడంతో ప్యాసింజర్ ఆటోలు వెలవెల బోతున్నాయి ప్రతిరోజు రాయికల్ మండలానికి చెందిన సుమారు 150 ఆటోలు నడుస్తున్నాయి. మహిళలు ఉచితంగా ప్రయాణించేందుకు ఆర్టీసీ బస్సులను వేయడంతో ఆటోల్లో మహిళలు ఎక్కడం లేదు మహిళలతో పాటు పురుషులు కూడా బస్సులోనే ప్రయాణిస్తున్నారు. ఆటోలపై ఆధారపడ్డవారు తమ కుటుంబాలను పోషించుకోవాలంటే అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆదివారం వస్తే మా పరిస్థితి మరీ అధ్వానంగా మారిందని వారు వాపోతున్నారు. ప్రభుత్వం స్పందించి తమకు దారి చూపాలని కోరుతున్నారు.

## పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి



జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష

**జగిత్యాల ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):** మార్చి 18 నుండి ఏప్రిల్ 2 వరకు జరుగనున్న పదవ తరగతి వార్షిక పరీక్షలు పకడ్బందీగా, ఎలాంటి సంఘటనలు తావివ్వకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. సోమవారం ప్రజావాణి అనంతరం పదవ తరగతి వార్షిక పరీక్షలపై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి వార్షిక పరీక్షలలో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయడానికి భరోసా కల్పించాలని అన్నారు. మార్చి 18 నుండి ఏప్రిల్ 2 వరకు జరిగే వార్షిక పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 67 కేంద్రాలలో 11,365 మంది విద్యార్థులు పరీక్షా హాజరు కానున్నారని, 435 పాఠశాలలోని 5602 బాలురు, 5763 బాలికలు పరీక్ష రాయనున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణకు 67 మంది చీఫ్ సూపరింటెండెంట్ లు, 67 డిపార్ట్ మెంటల్ ఆఫీసర్లు, 6 గురు అదనపు డిపార్ట్ మెంటల్ అధికారులు, 4 గురు ప్లైయింగ్ స్క్వాడ్ లు, 22 మంది వాహన ఇంచార్జ్ లు, కస్టోడియన్లు, 702 మంది ఇన్విజిలేటర్లను నియమించడం జరిగిందని తెలిపారు. 67 కేంద్రాలలో 144 సెక్షన్ విధించడంతో పాటు జిరాక్స్ సెంటర్లను మూసి వేయాలని అన్నారు. ప్లైయింగ్ స్క్వాడ్ ఏర్పాటుకు 4 గురు డిప్యూటి తహశీల్దార్లను డిప్యూట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రతీ పరీక్ష కేంద్రం లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. పరీక్షలు నిర్వహించే సమయంలో విద్యుత్ సరఫలో అంతరాయం కలుగాకుండా ఏర్పాట్లు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతం నుండి వచ్చే విద్యార్థులకు సమయానికి ముందే బస్సుల సమయాలను రీ షెడ్యుల్ చేయాలని ఆర్టీసి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జవాబు పాత్రలను పార్శిల్ చేయడానికి పోస్టల్ అధికారులు సహకరించాలని, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. విద్యార్థులు పరీక్షల సందర్భంలో ఎలాంటి భయాందోళనలు, ఒత్తిడులకు లోనవకుండా పాఠశాల యాజమాన్యాలు, అధికారులు వారి పర్యటన సందర్భంలో వివరించాలని తెలిపారు. మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు వారి పర్యటన సందర్భంలో పాఠశాలలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడాలని మనోధైర్యాన్ని కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దివాకర, జిల్లా విద్యాశాఖ అధికారి జగన్ మోహన్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సీతా ఫల్మండిలో శివాజీ మహారాజ్ శోభాయాత్ర



**సికింద్రాబాద్ ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):** సికింద్రాబాద్ నియోజకవర్గం సీతా ఫల్మండి లో సోమవారం హిందువుల ఆరాధ్యదైవం, స్వధర్మ రాజ్య స్థాపన కోసం కత్తి పట్టిన గొప్ప మరాఠా యోధుడు చత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక ఉప్పర్ బస్తీ లో శివాజీ సోల్జర్స్ సాయి ఆధ్వర్యంలో నిర్వహించిన శివాజీ మహారాజ్ శోభాయాత్రలో స్థానిక కార్పొరేటర్ సామల హేమ, బౌద్ధనగర్ కార్పొరేటర్ కంది శైలజ లు పాల్గొన్నారు. ప్రతి ఒక్కరు శివాజీ మహారాజ్ చూపిన బాటలో నడవాలని కార్పొరేటర్లు పిలుపునిచ్చారు.

## బీజేపీ నేతకు బండి సంజయ్ పరామర్శ

**సికింద్రాబాద్, ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):** బన్సీలాల్ పేట్ డివిజన్ కు చెందిన బీజేపీ నాయకులు వై. శ్రీనివాస్, వై. సురేష్ లను కరీంనగర్ ఎంపీ, బీజేపీ మాజీ స్టేట్ చీఫ్ బండి సంజయ్ సోమవారం పరామర్శించారు. డివిజన్ లోని సీసీ నగర్ కు చెందిన శ్రీనివాస్, సురేష్ ల మాతృమూర్తి రాజమణి ఇటీవల మరణించిన విషయం తెలుసుకొన్న బండి సంజయ్ ఈమేరకు స్థానిక నేతలతో కలసి వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. జిల్లా, డివిజన్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ప్యూరిఫై యంత్రాన్ని అందజేసిన కంపెనీ

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):**



కార్పొరేట్ సామాజిక సేవలో భాగంగా విర్బ్యాక్ యానిమల్ హెల్త్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ భీమదేవరపల్లి ప్రభుత్వ పాఠశాలకు 60 వేల విలువ చేసే ఆర్ది ప్యూరిఫై వాటర్ యంత్రాన్ని అందజేశారు. ఈ యంత్రాన్ని విద్యార్థులు పరిరక్షించుకొని వినియోగించాలని ప్రతినిధులు సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. ప్రభాకర్ అధ్యాపక బృందం, విద్యార్థులు కంపెనీ ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ మేనేజర్ వి. మహేష్, ప్రతినిధులు కె. రాజ్ కమల్, కె. ప్రణయ్ పాల్గోన్నారు.

## సికింద్రాబాద్‌లో ఛత్రపతి శివాజీ జయంతి



**సికింద్రాబాద్ ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):** ఛత్రపతి శివాజీ జయంతి కార్యక్రమాన్ని సోమవారం సికింద్రాబాద్ లో ఘనంగా నిర్వహించారు. స్వధర్మ రాజ్య స్థాపన కోసం కత్తి పట్టిన మరాఠా యోధుడు ఓటమి ఎరుగని ధీరుడు అని ఈసందర్భంగా పలువుర వక్తలు శివాజీ ని కొనియాడారు. హిందువుల ఆరాధ్య దైవంగా నిలిచిన చత్రపతి శివాజీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని కోరారు. భరతమాత ముద్దుబిడ్డ శివాజీని ఆదర్శంగా తీసుకోవాలని తెలంగాణ ఉద్యమకారుడు, అఖిల భారత ముదిరాజ్ సంఘ అద్యక్షుడు పొట్లకాయల వెంకటేశ్వర్ పేర్కొన్నారు.

# గ్రామపంచాయతీ టాక్టర్ ట్రాలీ టైర్లు మాయం

- రెచ్చిపోతున్న దొంగలు
- సీసీ కెమెరాలు ఉన్నాయా?

**వేలేర్ ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):**





వేలేరు మండలం బండ తండ గ్రామంలోని స్మశాన వాటిక మరియు నర్సరీ దగ్గర ఉన్న గ్రామపంచాయతీ టాక్టర్ ట్రాలీ టైర్లు మాయం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన గ్రామ కార్యదర్శి రవీందర్ మాట్లాడుతూ నిన్న సాయంత్రం నర్సరీ కి నీళ్లు పట్టిన తర్వాత నర్సరీ దగ్గరనే రాత్రి పెట్టి వెళ్ళామని ఉదయం వచ్చి చూడడంతో ట్రాలీ టైర్లు గుర్తుతెలియని వ్యక్తులు ఇప్పి తీసుకెళ్లారని తెలిపారు గతంలో వేలేరు మండలం సోడాష్ పల్లి గ్రామం డంపింగ్ యార్డ్ దగ్గర కూడా గ్రామపంచాయతీ ట్రాక్టర్ ట్రాలీ టైర్లు కూడా మాయమైన ఇంతవరకు అధికారులు పట్టించుకోలేదు. విచ్చలవిడిగా దొంగలు రెచ్చిపోతున్న నిద్ర మధ్యలో అధికారులు ఉన్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా అధికారులు పట్టించుకుని దొంగలను కట్టడి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# నారాయణగిరి సమ్మక్క జాతర అభివృద్ధికి కృషి చేస్తా

- అమ్మవారి గద్దెల వరకు సీసీ రోడ్డు నిర్మాణం, లైట్లు,
- మంచినీటి కోసం పైపులైన్ ఏర్పాటు చేస్తా
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**ధర్మసాగర్ ప్రజామంటలు (ఫిబ్రవరి 19):**



నారాయణగిరి గ్రామంలో ఉన్నా మినీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతర అభివృద్ధికి కృషి చేస్తానని స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమావారం జాతర ఏర్పాట్లను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన వల్లపురెడ్డి సతీష్ రెడ్డి వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అమ్మవారి గద్దెల వద్ద ఏర్పాటు చేసిన హైమాస్ట్ విద్యుత్ లైట్లను, ఆలయ ప్రాంగణం చుట్టూ ఏర్పాటు చేసిన పెన్సింగ్ ను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ధర్మసాగర్ మండలంలో ఒక్క నారాయణగిరి గ్రామంలోనే సమ్మక్క సారలమ్మ మినీ మేడారం జాతర ను నిర్వహించడం శుభసూచకమని అన్నారు. వచ్చే జాతర వరకు సీసీ రోడ్డు, విద్యుత్ లైట్లు, ఆలయ ప్రాంగణం చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణాలకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో తన గెలుపుకు సహకరించి అత్యధిక మెజారిటీ ఇచ్చిన గ్రామస్థులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గద్దెల వద్ద హైమాస్ట్ లైట్లు , పెన్సింగ్ చేసిన దాత వల్లపురెడ్డి సతీష్ రెడ్డి ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ జాతర ఏర్పాట్లలో భాగంగా మరుగుదొడ్లు, నీటివసతి కల్పించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ వల్లపురెడ్డి రమాదేవి, జాతర నిర్వాహకులు అప్పని భాస్కర్, గ్రామ స్పెషల్ ఆఫీసర్, తహసీల్దార్ సదానందం, ఎంపిడివో అనిల్ కుమార్, నాయకులు పేసరు రమేష్, నర్సింహారెడ్డి, నాగరాజు, కడారి రమేష్, మధుకర్, పుట్ట కుమార్, గంటే కృష్ణ, కరుణాకర్, మడికంటి రాజయ్య, వెంకన్న, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాధాన్యత క్రమంలో ప్రజావాణి అర్జీలను పరిష్కరించండి

## ప్రజావాణి ఫిర్యాదులు 16.. జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా

**జగిత్యాల ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):**






ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతు లను అదనపు కలెక్టర్ దివాకర తో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్ట ర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాం తాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటిక ప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 16 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దివాకర, కోరుట్ల, మెట్ పల్లి ఆర్డిఒలు, రాజేశ్వర్, శ్రీనివాస్, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ శ్రీనివాస్, డిఆర్డిఓ సంపత్ రావు, జెడ్పి సి.ఈ.ఓ. గౌతమ్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్ష కులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మైక్రో బయాలజీ పుస్తకం రాసిన

## జగిత్యాల ఉమెన్ డిగ్రీ రెసిడెన్షియల్ కళాశాల మైక్రో బయాలజీ ఉ పాధ్యాయులు చెట్ పెల్లి స్వప్న, మస్రత్ బుతోల్

## అభినందించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):**




జగిత్యాలలోని సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో మైక్రో బయాలజీ విభాగాధిపతిగా పనిచేస్తున్న చెట్ పెల్లి స్వప్న మరియు ఫుడ్ సైన్స్ విభాగాధిపతిగా పనిచేస్తున్న మస్రత్ బుతోల్ లు "ఫ్రమ్ ఫామ్ టు టేబుల్ – మైక్రోబియల్ ఇన్ఫ్లుయెన్సెస్ ఆన్ ఫుడ్" అనే పుస్తకాన్ని సంయుక్తంగా రచించి శనివారం రోజున హైదరాబాద్ పట్టణంలో వివిధ యూనివర్సిటీ ప్రొఫెసర్ల చేతుల మీదుగా ప్రశాన్ పబ్లికేషన్స్ ముంబాయి వారు నిర్వహించిన కార్యక్రమంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ పుస్తకం బిఎస్సి మైక్రో బయాలజీ, బీఎస్సీ మరియు ఎమ్మెల్సీ ఫుడ్ సైన్స్ విద్యార్థులకు ఎంతగానో దోహదపడుతుందని, విద్యార్థులు ఉపయోగించుకోవాలని ఆకాంక్షించారు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్.ఈ సందర్భంగా బుక్ రాసిన స్వప్న ను ఎమ్మెల్యే అభినందించారు.

# ఛత్రపతి శివాజీ విగ్రహ రెండు గ్రామాల్లో ఆవిష్కరణ వెంగలాపూర్ చిల్వాకోడూరు



**గొల్లపల్లి (ప్రజామంటలు) ఫిబ్రవరి 19:** మండలంలోని చిల్వకొడుర్ గ్రామంలో ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా ఛత్రపతి శివాజీ హిందూసేన ఆధ్వర్యంలో ఛత్రపతి విగ్రహం సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు శోభయాత్ర నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు శివాజీ యువ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగు శ్రీనివాస్ గౌడ్, అనంతరెడ్డి,కొంద్ర మల్లారెడ్డి, వినోద్, రాజిరెడ్డి, చత్రపతి శివాజీ హిందూ సేన సభ్యులు పాల్గొన్నారు.

# సెమిస్టర్ ఫలితాలలో ప్రతిభ కనబరిచిన

## ఎన్.ఎస్.వి. డిగ్రీ కళాశాల విద్యార్థులు

**జగిత్యాల ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):**





శాతవాహన యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ మొదటి మరియు మూడవ సెమిస్టర్ ఫలితాలలో ఎన్ ఎస్ వి డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉత్తమమైన ప్రతిభను కనబరిచారు మూడవ సెమిస్టర్ బీఎస్సీ ఎంఎస్టిసిఎస్ గ్రూపులో శీలం లావని ప్రియా 9.28 జీపీఏ ,బీకాం విభాగంలో దయాల అనూష 9.15 జిపిఏలు అలాగే మొదటి సెమిస్టర్ బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్ గ్రూపులో పలికొండ ప్రసన్న 9.12 జిపిఏ లతో కళాశాలలో ప్రథమ స్థానంలో నిలిచి శాతవాహ న యూనివర్సిటీ స్థాయిలో స్థాయిలో అత్యధిక జిపిఎల్ సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ మరియు అకాడమిక్ డైరెక్టర్ శ్రీపాద నరేష్ ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ అకాడమిక్ డైరెక్టర్ శ్రీపాద నరేష్, ప్రిన్సిపాల్ గోపి, మునీందర్ రెడ్డి, అధ్యాపక బృందం ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.



జగిత్యాల మండలం కండ్లపెల్లి గ్రామంలోని అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ విగ్రహానికి ఆర్థిక సహాయానికి తోడ్పడినందుకు ఎమ్మెల్సీ ఎల్. రమణ ని కమిటీ సభ్యులు సత్కరించి ధన్యవాదాలు తెలిపారు.

# సింహం సింగిల్‌గానే వస్తుంది

## ఓటమి భయంతోనే పొత్తులు..! ఏపీ డిప్యూటీ సీఎం ముత్యాల నాయుడు

**అమరావతి,ఫిబ్రవరి19:** టీడీపీ అధినేత చంద్రబాబుపై విరుచుకుపడ్డారు ఏపీ డిప్యూటీ సీఎం ముత్యాల నాయుడు.. శ్రీకాకుళంలో మీడియాతో మాట్లాడిన ఆయన.. చంద్రబాబు, లోకేష్ సభలకు, సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సభలకు ఉన్న ప్రజా స్పందన గమనించండి అని సూచించారు. మాట ఇచ్చిన తరువాత వెన్నుపోటు పొడవడం చంద్రబాబుకే చెల్లిందని దుయ్యబట్టిన ఆయన.. గత ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీల పేరుతో దోచేసే పరిస్థితి ఉండేది.. కానీ, ప్రస్తుతం రాష్ట్రంలో అలంటి పరిస్థితి లేదన్నారు. సీఎం వైఎస్ జగన్ నాయకత్వంలో సంక్షేమ –అభివృద్ధి పాలన అందిస్తున్నాం అని వెల్లడించారు. ఇక, గతంలో పాఠశాలలు పెచ్చులు ఊడిపోయేవి, నేడు గ్రానైట్ పలకలతో గదులు సిద్ధం చేశామని తెలిపారు ముత్యాల నాయుడు.. టీడీపీ వ్యతిరేకించినా విద్యార్థులకు ఇంగ్లీషు మీడియం నేర్పిస్తున్నాం అన్నారు.

# ఛత్రపతి శివాజీ 398వ జయంతి వేడుకలు

**కొడిమ్యాల ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం సంద్రాల్లపల్లి ప్రాథమిక పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు ఏనుగు ఆదిరెడ్డి ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ 398 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ చిత్ర పటానికి పూలమాల, పూలు వేసి వేడుకలు జరిపారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు ఏనుగు ఆదిరెడ్డి మాట్లాడుతూ.... శివాజీ మహారాజ్ 1627 ఫిబ్రవరి 19 న జన్మించాడు. శివాజీ మొఘ లులను ఎదురించి మరాఠా రాజ్యాన్ని స్థాపించిన గొప్ప వ్యక్తి, శివాజీ గురువు సమర్థ రామదాసు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏనుగు ఆదిరెడ్డి, ఉపాద్యాయులు స్వర్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి

## జయనగర్ లో అన్నదానం

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):**



ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి సందర్భంగా బన్సీలాల్ పేట్ డివిజన్ న్యూ బోయిగూడ జయ నగర్ కాలనీ మున్సిపల్ గ్రౌండ్ ప్రాంతములో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర యువమోర్చా నాయకులు మర్రి పురూరవరెడ్డి అనుచరుల ఆధ్వర్యంలో వందలాది మంది మందికి అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా యువ మోర్చా నేత మర్రి పురూరవరెడ్డి, సికింద్రాబాద్ పార్లమెంటరీ కన్వీనర్ టి.రాజశేఖర్ రెడ్డి లు పాల్గొని, చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. హిందూ మతం ధర్మం వ్యాప్తికి విశేష కృషి చేసిన మరాఠా యోధుడు శివాజీ మహారాజ్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. కార్యక్రమంలో డివిజన్ పార్టీ నాయకులు ఉమేశ్ ఖండేల్వాల్, సుంకపాక రాజు, శీలం శివలింగం, రాజేశ్, గణేశ్, గుంటి సత్యనారాయణ, అంబాల ఈశ్వర్ బాబు, పార్శి పరమేశ్, మంచాల గోపి, పిట్ల శ్రీనివాస్, అన్నెపాక స్వామి, సగత్ వాళ్ళ వంశీ, విజయ్ కుమార్, గంగిరెడ్డి అభినవ్, వెంకటేశ్ కిరణ్, వికాస్, కిరీటా, రాణా ప్రతాప్, అజయ్ పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

## నిర్వహించిన 'ఆరే సంక్షేమ సంఘం'

**ఎల్కతుర్తి ఫిబ్రవరి 19 (ప్రజామంటలు)**




హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఆరే కులస్తుల ఆధ్వర్యంలో శ్రీ ఛత్రపతి శివాజీ 395 వ సంవత్సరం జయంతి మండల అధ్యక్షుడు కుడితాడి రాజు ప్రధాన కార్యదర్శి ఇంగే రవీందర్ జెండా ఆవిష్కరించారు. శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వీట్లు, పండ్లు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎస్సై రాజ కుమార్ స్థానిక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, జిల్లా నాయకులు సుకినే సుధాకర్, ఇంగే భాస్కర్, ఇంగే శివాజీ మండల నాయకులు సుఖినే సంతాజి, కుడితాడి చిరంజీవి, గోలి రాజేశ్వరరావు, బూర్గుల రామారావు, ఎంపీటీసీ కడారి రాజు, స్థానిక సర్పంచ్ నిరంజన్ రెడ్డి, చింతలపల్లి సర్పంచ్ కుడితాడి అనిత రాజు, ఇంగే రాజేశ్వరరావు, ఇంగే రాజు, ఇంగే రవి, బూర్గుల ఫిరోజి, అంబీరు నర్సింగ, మల్లయ్య, బుసారీ శివాజీ, ఎంకమూరి బిక్షపతి, రణధీర్, మొగిలి, వివిధ గ్రామాల నుండి వచ్చిన ఆరే సంక్షేమ సంఘ కుల పెద్దలు, బంధువులు, తదితరులు పాల్గొని జై శివాజీ జై భవాని అని నినాదానాలు చేశారు.



జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన జగిత్యాల జిల్లా సంక్షేమ శాఖ అధికారిగా నూతనంగా నియామకమైన వాణిశ్రీ. వెంట ఉన్న కౌన్సిలర్లు కూతురు రాజేష్, కప్పల శ్రీకాంత్, పిట్ట ధర్మరాజు



జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన రాయికల్ మండలం ఎంపిడిఓ గా నూతనంగా నియామకమయిన చిరంజీవి. గ్రామాల అభివృద్ధికి, పారిశుద్యానికి, ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్న ఎమ్మెల్యే.

# వైభవంగా మహా లింగార్చన

**జగిత్యాల ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):**



బ్రాహ్మణ వీధిలో మోతె ఉమాకాంత్ సంధ్యారాణి దంపతుల ఆధ్వర్యంలో సోమవారం మహా లింగార్చన వైభవంగా జరిగింది. వేములవాడ వేద పండితులు కుంభకోణం రాజేందర్ చొప్పకట్ల కార్తీక్, నందగిరి భాను లు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పొలాస పండితులు పాలెపు వెంకటేశ్వర్లు, తిగుళ్ళ సూర్య నారాయణ, బ్రాహ్మణులు మోత్కూరి శ్రీనివాస్, చెరుకు మహేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు. మాఘ శుద్ధ ఏకాదశి పర్వదినం లింగార్చన విశిష్టత గురించి పండితులు వివరించారు.

prajamantalau daily pages (20-02-24)r_times of varha main (13-2).qxd 2/20/2024 12:33 AM Page 6



# ఓటర్ టర్న్ ఔట్ పెరిగేలా విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**




జగిత్యాల ఫిబ్రవరి 19 (ప్రజామంటలు):

రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ఓటర్ టర్న్ అవుట్ పెరిగే విధంగా విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ% ఓటర్ల నమోదుకు జనవరి 1, 2024 ప్రామాణికంగా తీసుకుని అప్పటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో చోటు కల్పిస్తూ ఓటరు జాబితా రూపొందించామని, అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా నూతనంగా నమోదైన ఓటర్ల జాబితా వివరాలను మరోసారి ధ్రువీకరించుకోవాలని ఆయన సూచించారు. పారదర్శకంగా ఓటరు జాబితా రూపొందించడం జరిగిందని ఓటరు జాబితాలో వచ్చే మార్పులపై ఎప్పటి కప్పుడు స్థానిక రాజకీయ పార్టీల ప్రతినిధులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా వినూత్న రీతిలో స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ పట్టణ ప్రాంతాలలో ఒకే కుటుంబం లోని ఓటర్లు వివిధ పోలింగ్ కేంద్రాలలో నమోదు అయిన వారిని ఒకే పోలింగ్ కేంద్రంలో నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఫారం 8 ద్వారా పోలింగ్ కేంద్రం మార్చుకోవడానికి దరఖాస్తు చేసుకోవడం జరుగుతున్నదని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్ దివాకర, కోరుట్ల రెవెన్యూ డివిజన్ అధికారి రాజేశ్వర్, జగిత్యాల ఇంఛార్జి ఆర్డీఓ ఎస్ది సి శ్రీనివాస్, తహశీల్దార్లు వరందన్, చైతన్య పాల్గొన్నారు.

# నూతన ఎంపీడీవోను కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్**

ఎల్కతుర్తి ఫిబ్రవరి 19 (ప్రజామంటలు)



ఎల్కతుర్తి మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్ ఆధ్వర్యంలో నూతనంగా ఎల్కతుర్తి మండలం ప్రజా పరిషత్ ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన విజయ్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గతంలో ఎంపీడీవో గా ఉన్న తూర్పాటి సునీత స్థానంలో విజయ్ కుమార్ ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపీడీవో విజయ్ కుమార్ ను సన్మానించి పూల బోకే అందజేశారు.. అనంతరం ఎంపీడీవో విజయ్ కుమార్ మాట్లాడుతూ.... మండలంలో ప్రతి సమస్యను పరిష్కరించి అభివృద్ధి లక్ష్యంగా ఎల్కతుర్తి మండలమును హుస్నాబాద్ నియోజకవర్గంలోనే ముందంజలో ఉండే విధంగా తన కర్తవ్యాన్ని నిర్ణయిస్తానని ప్రతి ఒక్కరూ పార్టీలకు అతీతంగా సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు వెల్తూరి రత్నాకర్. బీసీ సెల్ అధ్యక్షుడు గొడిశాల నరేష్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు పాక రమేష్, గొడిశాల రాజయ్యగౌడ్, మాజీ వార్డ్ నెంబర్ అంబాల స్వామి, తిమ్మాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు భాస్కర్, కేశవాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు ఈర రమేష్, చల్ల మల్లికార్జున్, యూత్ అధ్యక్షులు ఈర భీమ్ రాజ్, బక్క రవి, భాస్కర్, ప్రకాష్, తిరుమలరావు, జగన్, ఎం. హెచ్.డి. హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల సురేష్, ప్రదీప్ గౌడ్, అంబాల చింటూ లక్ష్మీనారాయణ రాజ్ కుమార్ చింతలపల్లి గ్రామ శాఖ అధ్యక్షురాలు బొంకూరి మరియా, మాజీ సర్పంచ్ అడ్డూరి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# మనువాదుల కుట్రలకు బలైపోయిన మహారాజ్ బహుజన చక్రవర్తి

**శివాజీ మహారాజ్ 394 వ జయంతి**

భీమదేవరపల్లి ఫిబ్రవరి 18 (ప్రజామంటలు):



తెలంగాణ అంబేద్కర్ సంఘం మండలశాఖ ఆధ్వర్యంలో మరాఠా యోధుడు శివాజీ 394 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం నాయకులు మాట్లాడుతూ, శివాజీ మహారాజ్ శూద్రుడు అయినందున బ్రాహ్మణులు ఆయనకు పట్టాభిషేకం చేయమని, రాజు అయ్యే అర్హత కేవలం క్షత్రియులకు మాత్రమే ఉందంటూ అవమానించారు. అయినప్పటికీ మరాఠా రాష్ట్రాన్ని స్థాపించి, కుల మతాలకు అతీతంగా చక్కటి పాలనను అందించాడు. ఆయన సంస్థానంలో హిందూ, ముస్లింలు కలసి మెలసి సుఖ శాంతులతో జీవించారనేది చారిత్రక సత్యం. ఈ విషయాలు మనకు ఎవరు చెప్పరని, మనమే చరిత్రను చదివి తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం అంబేద్కర్ కూడలి వద్ద నిర్వహించి కేకు కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం మాజీ మండల అధ్యక్షుడు తాళ్లపల్లి అశోక్, దళిత నాయకులు బొల్లంపల్లి రాజు, అంబాల రాజ్ కుమార్, తాల్లపల్లి ఐలయ్య, తాల్లపల్లి సదానందం గౌడ, గోపాల్, బొల్లంపల్లి రమేష్, జుట్టు రమేష్, గాజుల ముత్యాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బజ్ బాల్‌పై ఆందోళనను వ్యక్తం చేసేలా ఉంది

**ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైకేల్ వాన్ కీలక వ్యాఖ్యలు**

భారత్ చేతిలో తమ జట్టు ఘోర పరాజయం పాలవడంపై ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైకేల్ వాన్ కీలక వ్యాఖ్యలు చేశాడు. అతను జట్టు బ్యాటింగ్‌పై ప్రశ్నలు లేవనెత్తాడు. బ్రెండన్ మెకల్లమ్ కోచింగ్, బెన్ స్టోక్స్ సారథ్యంలో ఇప్పటివరకు ఇంగ్లండ్ జట్టుకు ఇదే అత్యంత ఘోరమైన ఓటమి అంటూ ప్రకటించాడు. రాజ్‌కోట్ వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన మూడో టెస్టులో టీమిండియా 434 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తద్వారా సిరీస్‌లో టీమిండియా 2-1 ఆధిక్యంలో నిలిచింది. భారత్ తొలి ఇన్నింగ్స్ స్కోరు 445 పరుగులకు సమాధానంగా ఇంగ్లండ్ తన తొలి ఇన్నింగ్స్‌లో 319 పరుగులు చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో భారత్ 4 వికెట్లు కోల్పోయి 430 పరుగులు చేసింది.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ 394వ జయంతి వేడుకలు

**పాల్గొన్న డా. వకుళాభరణం కృష్ణ మోహన్ రావు**

హైదరాబాద్ ఫిబ్రవరి 20 (ప్రజామంటలు):



శూరత్వానికి, వీరత్వానికి ప్రతీకగా, ధర్మ పరిపాలన దక్షుడిగా చారిత్రక పుటలలో స్థిర స్థాయిగా నిలిచిన ఘనత ఛత్రపతి శివాజీ మహారాజ్ దే నని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు అన్నారు. యుద్ధాలలో ధర్మ నీతిని, పరిపాలనలో పరమత సహనం, స్త్రీల పట్ల అమితమైన గౌరవం, ప్రజలందరికీ సమాన హక్కులు, నాటి పాలనలోనే అందించిన గొప్ప రాజుగా ఆయన జీవితం ఎప్పటికీ ఆదర్శణీయమేనని అన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ 394 వ జయంతి వేడుకలను స్థానిక పాత నగరంలోని గౌలిగూడ ప్రాంతంలో, ఇంబ్లిబన్ పార్క్ సమీపంలో ఛత్రపతి శివాజీ 394 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ జయంతి కార్యక్రమాన్ని శ్రీ ఛత్రపతి శివాజీ మరాఠా నవయువక్ మండల్ వారు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా డా. వకుళాభరణంక్రిష్ణ మోహన్ రావు, విశిష్ట అతిథిలుగా మాజీ ఎమ్మెల్యే ప్రేమ్ సింగ్ రాథోడ్, శ్రీమతి మాధవి లతా, మదన్ జాదవ్, దిలీప్, ప్రకాష్ పాటిల్, వినోద్ షిండే తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డా.వకులాభరణం ప్రసంగిస్తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆరె మరాఠాలుగా బీసీ జాబితాలో కలిపే అవకాశం నాటి బీసీ కమిషన్ సభ్యునిగా తనకు అవకాశం వచ్చింది అన్నారు. అప్పటి బీసీ కమిషన్ సిఫార్సులను నాటి డా. వైఎస్సార్ ప్రభుత్వం ఆమోదించడం జరిగింది అని ఆయన గుర్తు చేశారు. సోమవారం నాడు జరిగిన ఈ జయంతి వేడుకలలో ఆరె మరాఠా కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యరో హారర్ మూవీ నెం.13' చిత్రం

కాలింగ్ బెల్', 'రాక్షసి' వంటి హారర్ థ్రిల్లర్స్‌తో ప్రేక్షకుల్ని ఆకట్టుకుని తనకంటూ ఓ ప్రత్యేకమైన బ్రాండ్‌ని ఏర్పరుచుకున్న దర్శకుడు పన్నా రాయల్'ఇంటి నెం.13' చిత్రంతో మరోసారి ప్రేక్షకుల్ని భయపెట్టేందుకు సిద్ధమవుతున్నారు. డిఫరెంట్ మిస్టీరియస్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ సినిమా మార్చి 1న రిలీజ్ అవుతోండగా ఈ చిత్రంతో పన్నా రాయల్ హ్యాట్రిక్ కొడతారని చిత్ర యూనిట్ కాన్ఫిడెంట్‌గా చెబుతోంది. రీగల్ ఫిలిం ప్రొడక్షన్స్ పతాకంపై డా. బర్కతుల్లా సమర్పణలో హేసన్ పాషా చిత్రాన్ని నిర్మించారు. ఇటీవల విడుదలైన ఈ సినిమా ఫస్ట్ లుక్‌కి మంచి స్పందన వచ్చింది. డిఫరెంట్‌గా ఉన్న టైటిల్.. అంతే డిఫరెంట్‌గా ఉన్న ఫస్ట్‌లుక్ ఆడియన్స్‌లో సినిమాపై క్యూరియాసిటీని క్రియేట్ చేస్తోంది. మార్చి 1న రిలీజ్ అవుతున్న నేపథ్యంలో 'ఇంటి నెం.13' రిలీజ్ పోస్టర్‌ను విడుదల చేసింది చిత్ర యూనిట్. ఈ సినిమాకి సంబంధించిన విశేషాలను దర్శకుడు పన్నారాయల్ వివరిస్తూ 'ఇప్పటివరకు తెలుగు ఆడియన్స్ ఎన్నో హారర్ సినిమాలు చూశారు. వాటికి పూర్తి భిన్నంగా ఉండే సినిమా ఇది. ఈ సినిమాలోని మిస్టరీ, సస్పెన్స్ ఆడియన్స్‌ని కట్టి పడేస్తాయి. సినిమాలో ప్రతి పది నిమిషాలకు వచ్చే ట్విస్ట్‌తో ఆడియన్స్ థ్రిల్ అవుతారు. హారర్ జోనర్‌లో 'ఇంటి నెం.13' డెఫినెట్‌గా ఒక కొత్త ట్రెండ్‌ని క్రియేట్ చేస్తుంది. టెక్నికల్ వేల్యూస్ ఈ సినిమాకి పెద్ద ప్లస్‌పాయింట్ అని చెప్పొచ్చన్నారు. ఈ తరహా సినిమాల్లో విజువల్ ఎఫెక్ట్స్‌కి ఎంతో ప్రాధాన్యం ఉంటుందని, దాన్ని దృష్టిలో ఉంచుకొని హాలీవుడ్ టెక్నీషియన్స్‌తో విజువల్ ఎఫెక్ట్స్ చేయించామన్నారు. ఈ సినిమాకి మరో ప్లస్ పాయింట్ వినోద్ యాజమాన్య మ్యూజిక్ అని తన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో ఆడియన్స్‌ని థ్రిల్ చేస్తాడన్నారు. సబ్జెక్ట్ విపరీతంగా నచ్చడం వల్ల ఔట్‌పుట్ అద్భుతంగా ఉండాలన్న ఉద్దేశంతో నిర్మాత హేసన్ పాషాగారు ఖర్చుకు ఎక్కడా వెనకాడకుండా ఒక మంచి ప్రొడక్ట్‌ని బయటికి తెచ్చారని, మేం అనుకున్న దానికన్నా సినిమా చాలా బాగా వచ్చిందన్నారు. తప్పకుండా ఇది ప్రేక్షకులకు డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్ నిస్తుంది' అన్నారు. ఇప్పటివరకు తెలుగు ఆడియన్స్ చూడని ఒక కొత్త తరహా చిత్రం 'ఇంటి నెం.13' . అతని గత చిత్రాలను ఎంత బాగా తీసారో వాటిని మించే స్థాయిలో ఈ చిత్రాన్ని తెరకెక్కించారన్నారు. మార్చి 1న ఈ డిఫరెంట్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాం. ఈ సినిమాను తప్పకుండా అందరూ ఎంజాయ్ చేస్తారు' అన్నారు. నవీద్‌బాబు, శివాంగి మెహ్రా, ఇర్ఫాన్, నికీషా, ఆనంద్‌రాజ్ (ఒనిజీనిట ఖీజీతీ), తనికెళ్ళ భరణి, పృథ్వీరాజ్, నెల్లూరు సుదర్శన్, శివన్నారాయణ, సత్యకృష్ణ, విజయ రంగరాజు, రవివర్మ, దేవియాని తదితరులు ముఖ్యపాత్రలు పోషించిన ఈ సినిమాకు సంగీతం: వినోద్ యాజమాన్య, సినిమాటోగ్రఫీ: పి.ఎస్.మణికర్ణన్, ఎడిటింగ్: సాయినాథ్ బద్వేల్, కొరియోగ్రఫీ: కె.శ్రీనివాస్, మాటలు: వెంకట్ బాలగోని, పన్నా రాయల్, పాటలు: రాంబాబు గోశాల, నిర్మాత: హేసన్ పాషా, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: పన్నా రాయల్.




# రామ్‌చరణ్ సరసన హీరోయిన్‌గా జాన్వీకపూర్



రామ్ చరణ్ హీరోగా 'ఉప్పెన' ఫేం బుచ్చిబాబు సాన దర్శకత్వంలో ఆర్‌సీ 16 వర్కింగ్ టైటిల్‌తో ఓ చిత్రం తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే కథా చర్చలు, మ్యూజిక్ సిటళట్టింగ్స్ పూర్తయ్యాయి. అయితే ఈ చిత్రంలో హీరోయిన్ ఎవరు? అని కొద్ది రోజులుగా చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే పలువురు హీరోయిన్ల పేరు బయటికొచ్చినా ఎక్కువ వినిపించిన పేరు మాత్రం అతిలోక సుందరి తనయ జాన్వీ కపూర్‌దే. రామ్‌చరణ్‌తో జాన్వీ జోడీ కట్టనుందనే వార్త చాలారోజులుగా హల్‌చల్ చేస్తోంది. ఇప్పుడు అదే నిజమైంది. 'ఆర్‌సీ16' చిత్రంలో రామ్‌చరణ్ సరసన హీరోయిన్ గా జాన్వీకపూర్ నటించనుంది. ఈ విషయాన్ని తన తండ్రి బోనీకపూర్ వెల్లడించారు. ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో 'త్వరలో జాన్వీకపూర్ చరణ్‌తో నటించనున్న చిత్రం త్వరలోనే ప్రారంభం కానుంది' అని స్వయంగా వెల్లడించారు. ప్రస్తుతం ఈ వార్త నెట్టింట వైరల్ అవుతోంది. మ్‌చరణ్ ప్రస్తుతం శంకర్ దర్శకత్వంలో 'గేమ్ ఛేంజర్' చిత్రంలో నటిస్తున్నారు. ఆ షూటింగ్ పూర్తయ్యాక 'ఆర్‌సీ16' ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఏప్రిల్ నుంచి ఈ చిత్రం సెట్స్ మీదకెళ్లనుందని టాక్ వినిపిస్తోంది. నేటివిటీ కథాంశంతో రూపొందనున్న ఈ చిత్రం తన కెరీర్‌లో అత్యుత్తమ చిత్రం కానుందని గతంలో చరణ్ తెలిపారు. ఇదొక అద్భుతమైన మట్టి చిత్రమని ఆయన వెల్లడించిన సంగతి తెలిసిందే! జాన్వీకపూర్ 'దేవర' చిత్రంలో టాలీవుడ్‌లో అడుగుపెడుతోంది. ఇది ఆమెకు తెలుగులో రెండో సినిమా కానుంది. అయితే జాన్వీ కపూర్ ఈ చిత్రంలో ఖరారైందని బోనీ కపూర్ వెల్లడించినప్పటి నుంచి రకరకాల కామెంట్లు వినిపిస్తున్నాయి. జాన్వీని హీరోయిన్ గా తీసుకోవడం పట్ల అభిమానులు నిరాశలో ఉన్నారు. ఆమె గ్లామర్ పాత్రలకు తప్ప నేటివిటీ కథలకు సూట్ కాదని కామెంట్లు చేస్తున్నారు. మరో నెటిజన్ అయితే 'ఆమెను ఎందుకు తీసుకున్నావ్ అన్నా.. ఒక్క హిట్ కూడా లేదు.. మార్చేసేయ్.. జాన్వీ కపూర్ వద్దు బాబోయ్' అని కామెంట్స్ చేశారు.

# డీఎస్సీ నోటీఫికేషన్‌పై విచారణ నేటికి వాయిదా..!

**అమరావతి,ఫిబ్రవరి19:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ నోటిఫికేషన్ పై ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ ఆకుల వెంకట శేషశాయి, జస్టిస్ సుమతి ధర్మాసనం ముందు విచారణ కొనసాగింది. ఈ సందర్భంగా ఎస్జీటీ టీచర్ పోస్టులకు బీఈడీ అభ్యర్థులను కూడా అనుమతించడ సుప్రీంకోర్టు నిబంధనలకు వ్యతిరేకం అని పిటిషనర్ న్యాయవాది జడ శ్రవణ్ కుమార్ తెలిపారు. దీనిపై బీఈడీ అభ్యర్థులను అనుమతించడం వలన పది లక్షల మంది డీఎడ్ అభ్యర్థులు తీవ్రంగా నష్టపోతున్నారన్న పిటిషనర్ న్యాయవాది జడ శ్రవణ్ కుమార్ పేర్కొన్నారు.ఇక, దేశ అత్యున్నత న్యాయస్థానం, ఎన్సీటీఈ నిబంధనలుకు పూర్తిగా వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఖాళీల ప్రక్రియ చేపట్టిందన్న పిటిషనర్ తెలిపారు. తప్పులతడకగా నోటిఫికేషన్ విడుదల చేసి లక్షలాది మంది జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం ఆడుకుంటుందన్న పిటిషనర్ ఆరోపించారు. ఇక, సుప్రీం కోర్టు తీర్పు స్పష్టంగా ఉన్నా బీఎడ్ అభ్యర్థులను ఎలా అనుమతిచారని ప్రభుత్వాన్ని ధర్మాసనం ప్రశ్నించింది. సుప్రీం కోర్టు తీర్పు మీకు వర్తించదా అని హైకోర్టు వ్యాఖ్యానించింది. ఒక్కసారి సుప్రీం కోర్టు ఆదేశాలు ఇస్తే అవి దేశ వ్యాప్తంగా అమలు కావలసిందే కదా అని ప్రభుత్వ న్యాయవాదిని న్యాయస్థానం ప్రశ్నించింది. అయితే, ప్రధాన న్యాయమూర్తి సెలవు కారణంగా రేపు ఈ పిటిషన్ ను విచరిస్తామని ధర్మాసనం వెల్లడించింది.

# విభిన్న కథాంశం ఒక పథకం ప్రకారం

వినోద్ విజయన్ ఫిలిమ్స్, విహారి సినిమా హౌజ్ బ్యానర్స్ పై సాయిరామ్ శంకర్ , అశీమా నర్వాల్, శృతీ సోధిలు హీరోహీరోయిన్లుగా ఎన్నో జాతీయ అంతర్జాతీయ అవార్డులు అందుకున్న వినోద్ విజయన్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'ఒక పథకం ప్రకారం'. వినోద్ విజయన్, గార్లపాటి రమేష్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రాన్ని మార్చి లో థియేటర్ విడుదల చేయనున్నట్లు ప్రకటించింది చిత్రబృందం. ఈ సందర్భంగా నిర్మాత, దర్శకుడు వినోద్ విజయన్ మాట్లాడుతూ.. 'విభిన్నమైన కథాంశంతో ఈ సినిమా రూపొందింది. ఈ థ్రిల్లర్ సినిమాలో హీరో సాయిరామ్ శంకర్ విభిన్నమైన, పవర్ ఫుల్ అడ్వకేట్ పాత్రలో కనిపిస్తారు. సముద్రఖని పోలీస్ ఆఫీసర్ పాత్రలో అత్యద్భుతంగా నటించారు. గోపిసుందర్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సినిమాకే హైలైట్ గా నిలుస్తుందన్నారు. రాహుల్ రాజ్ అద్భుతమైన రెండు పాటలు అందించగా, సిధ్ శ్రీరాం ఆ పాటలకు ప్రాణం పోశారన్నారు. ఇప్పటికే టిప్స్ మ్యూజిక్ ద్వారా విడుదలై మొదటి పాట 'ఒసారిలా రా' మంచి రెస్పాన్స్ అందుకుందని, డి.ఓ.పి రాజీవ్ రవి, ఆర్ట్ డైరెక్టర్: సంతోష్ రామన్, సౌండ్: ఎస్ రాధా కృష్ణన్, మేకప్: పట్టణం రషీద్, పట్టణం షా, ఇలా ఐదుగురు నేషనల్ అవార్డు విన్నర్స్ ఈ చిత్రానికి టెక్నిషియన్స్ గా పనిచేశారన్నారు.

# దంగల్ అమ్మాయి మృతిపై తల్లిదండ్రుల కన్నీరుకుమున్నీరు



బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్ట్ ఆమిర్ ఖాన్'దంగల్' చిత్రంలో నటించి చక్కని గుర్తింపు తెచ్చుకున్నారు సుహానీ భట్నాగర్ .బబితా కుమారిగా ప్రేక్షకులకు చేరువైన ఆమె అరుదైన వ్యాధితో ఇటీవల మృతి చెందారు. దీనిపై తాజాగా ఆమె తల్లి పూజ మీడియాతో మాట్లాడారు. 'మేము సుహానీ వ్యాధి గురించి ఎవరికీ చెప్పలేదు. ఆమెకు ఎంతో సపోర్ట్‌గా ఉండే ఆమిర్ ఖాన్‌కు కూడా దీని గురించి చెప్పలేదు. ఇది కేవలం చర్మ సమస్య అనుకున్నాం. సంబంధిత వైద్య నిపుణులను సంప్రదించాం. చికిత్స కోసం ఎయిమ్స్‌లో చేర్పించాక.. డెర్మటోమయోసైటిస్ వ్యాధిగా వైద్యులు గుర్తించారు. ఇన్‌ఫెక్షన్ బారిన పడి శ్వాస తీసుకోవడం కష్టంగా మారడంతో ఆమె ప్రాణాలు విడిచింది. సుహానీ చాలా తెలివైన అమ్మాయి. చేసే ప్రతి పనిలో రాణించాలనుకునేది. తను దంగల్ చిత్రం చేయడం వల్ల తల్లిదండ్రులుగా మాకు ఎంతో గుర్తింపు తెచ్చిపెట్టింది. అందరి తల్లిదండ్రుల్లానే మేము మా అమ్మాయిని చూసి చాలా గర్వపడేవాళ్లం' అని ఆమె కన్నీరుమున్నీరైంది.'సుహానీ ఇకలేదన్న వార్త మా మనసుల్ని తీవ్రంగా కలచివేస్తోంది. ఆమె కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాను. ఆమె లేకుండా 'దంగల్' అసంపూర్ణం. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలి' అంటూ ఆమిర్ ఖాన్ ప్రొడక్షన్స్ సంస్థ సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేసిన సంగతి తెలిసిందే.

## విరాట్ కోహ్లీ వినయంగా ఉంటాడు

### కోహ్లీపై పాకిస్థాన్ యువ పేసర్ ప్రశంసలు



విరాట్ కోహ్లీ మైదానంలో ఉన్నప్పుడు చాలా వినయంతో చాలా సాదాసీదా వ్యక్తిగా ఉంటాడని పాకిస్థాన్ యువ పేసర్ నసీమ్ షా అన్నాడు. నసీమ్ 2022లో మెల్‌బోర్న్‌లోని క్రికెట్ గ్రౌండ్‌లో ఆసియా కప్‌లో 20 మ్యాచ్‌తో పేసర్‌గా అరంగేట్రం చేశాడు. మొదటి మ్యాచే భారత్‌తో ఆడాడు. నసీమ్ తన అరంగేట్రంలోనే బాగా బౌలింగ్ చేసి కేఎల్ రాహుల్, సూర్యకుమార్ యాదవ్‌ను అవుట్ చేశాడు. తన స్పెల్ లో (4-0-27-2) మెరుగ్గానే బౌలింగ్ చేసి ఆకట్టుకున్నాడు. విరాట్ కోహ్లీ చాలా పెద్ద స్టార్ అయినప్పటికి మైదానంలో ఉన్నప్పుడు ఎలాంటి వైఖరి చూపించకుండా.. చాలా వినయపూర్వకంగా, సాధారణ వ్యక్తిగా ఉంటాడని నషీమ్ షా అన్నాడు. అతను ఆటపై చాలా ప్యాషీనేట్‌గా ఉంటాడన్నాడు. వ్యక్తిగతంగా కూడా చాలా మంచి వ్యక్తి అని నసీమ్ షా ఓ టీవీ చానల్‌లో తెలిపారు. నసీమ్ షా ఆసియా కప్ 2023 నుంచి ఆటకు దూరంగా ఉన్నాడు. 2023 వన్డే ప్రపంచ కప్ లో ఓడిన తర్వాత ఆ బాధ నుంచి ప్రస్తుతం కోలుకునే దశలో ఉన్నామన్నాడు. ప్రస్తుతం ఇంగ్లాండ్ తో భారత్ టెస్టు సిరీస్‌లో 2-1తో ఆధిక్యంలో ఉంది. రాంచీలోని జేఎస్‌సీఏ స్టేడియంలో జరిగే నాల్గవ టెస్ట్ మ్యాచ్‌పై దృష్టి సారిస్తుంది. ఈ మ్యాచ్ ఇంగ్లాండ్‌కు డూ-ఆర్-డై మ్యాచ్. మరోవైపు ఐదు టెస్టుల సిరీస్‌ను కైవసం చేసుకునేందుకు ఆతిథ్య భారత్ ఈ మ్యాచ్‌లో విజయం సాధించాలని చూస్తోంది.

## సర్ఫరాజ్‌పై నిఘా పెట్టిన రోహిత్




భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య జరిగిన మూడో టెస్టులో సర్ఫరాజ్ ఖాన్ అరంగేట్రం చేయడమే కాకుండా తన పేరును ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పాడు. రాజ్‌కోట్‌లో సర్ఫరాజ్ అద్భుత ప్రదర్శనతో డెబ్యూ మ్యాచ్‌లోనే రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ హాఫ్ సెంచరీలు సాధించాడు. కానీ, రాజ్‌కోట్‌ను శాసించిన సర్ఫరాజ్ టీమ్ ఇండియాలో చేరడానికి ముందు సీక్రెట్‌గా ఎంక్వైరీకి గురయ్యాడంట. ఈ ముంబై ఆటగాడిపై గూఢచర్యం చేశారంట. సర్ఫరాజ్ విషయంలో ఇదంతా చేసింది మరెవరో కాదు.. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ అని తెలిస్తే షాక్ అవ్వాల్సిందే. ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. ఈ విషయాన్ని రోహిత్ శర్మ కూడా బయటపెట్టాడు. ఈ విషయాన్ని రోహిత్ శర్మ ఎప్పుడు బయటపెట్టాడనేది ఇప్పుడు ప్రశ్న. ఐతే రాజ్‌కోట్ టెస్టు తర్వాత విలేకరుల సమావేశంలో భారత కెప్టెన్ ఈ ప్రకటన చేశాడు. రోహిత్ చెప్పిన దాని ప్రకారం, గత కొన్నేళ్లుగా దేశవాళీ క్రికెట్‌లో అలజడి సృష్టిస్తోన్న, ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 70 సగటుతో పరుగులు చేస్తున్న బ్యాట్స్‌మన్ గురించి రోహిత్‌కు పెద్దగా తెలియదు. సర్ఫరాజ్ బ్యాటింగ్‌ను రోహిత్ చాలా తక్కువగా చూశాడు. ఎందుకంటే అది చూసి ఉంటే సర్ఫరాజ్ గురించి విచారణ చేయాల్సిన అవసరం ఉండేది కాదు.రాజ్‌కోట్ టెస్టు ముగిసిన తర్వాత రోహిత్ శర్మ మాట్లాడుతూ.. సర్ఫరాజ్ బ్యాటింగ్‌ను తాను పెద్దగా చూడలేదని తెలిపాడు. అయితే ముంబైకి చెందిన కొందరు ఆటగాళ్ల నుంచి సర్ఫరాజ్‌పై ప్రశంసలు వచ్చాయి. క్లిష్ట పరిస్థితుల్లో పరుగులు చేయడంలో, భారీ స్కోర్లు చేయడంలో సర్ఫరాజ్ నిపుణుడని ప్రకటించాడు. అతనికి ఆడే స్వేచ్ఛ ఇస్తే, ఈ పనిని అతను మరింత ఈజీగా చేయగలడు అంటూ ప్రకటించాడు.సర్ఫరాజ్ గురించి విన్నాను. అతని ఆట గురించి తెలుసుకున్న తర్వాత, అతని స్వభావం, శైలిని తెలుసుకోవడం ప్రారంభించాను అని రోహిత్ తెలిపాడు. అతని వ్యక్తిత్వం ఎలా ఉంటుందో తెలిసి నేను ఆశ్చర్యపోయాను. నేను అనుకున్నట్లుగా, చూసినట్లుగా, విన్నట్లుగా, రాజ్‌కోట్ టెస్టులో సర్ఫరాజ్ ఖాన్ సరిగ్గా అదే విధంగా కనిపించాడు. అతను పరుగుల కోసం అద్భుతమైన ఆకలిని కలిగి ఉండటమే కాకుండా నిలకడగా భారీ స్కోర్ చేయాలనుకునే బ్యాట్స్‌మెన్‌గా నాకు అనిపించాడు. రాజ్‌కోట్ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో సర్ఫరాజ్ ఖాన్ 62 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. రెండో ఇన్నింగ్స్‌లో 68 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. అరంగేట్రం టెస్టులో రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ హాఫ్ సెంచరీలు సాధించిన నాలుగో భారత ఆటగాడు సర్ఫరాజ్ నిలిచాడు. రాజ్‌కోట్‌లో కెప్టెన్ రోహిత్ శర్మ నమ్మకాన్ని నిలబెట్టుకున్నాడు. అలాగే, ఈ ప్రదర్శన ఆధారంగా భారత జట్టులో చోటు ఖాయం చేసుకున్నట్లు అనిపిస్తోంది.

## భారత జట్టు ఎలాంటి పిచ్‌లపై అయినా విజయం సాధిస్తుంది

భారత జట్టు ఎలాంటి పిచ్‌లపై అయినా విజయం సాధిస్తుందని కెప్టెన్ రోహిత్ శర్మ అన్నాడు. టర్నింగ్ ట్రాక్‌లపై సుడులు తిరిగే బంతిని ఎదుర్కోవడంతో పాటు మిగతా పిచ్‌ల పైనా ఆడటం తమ బలం తెలిపాడు. పలానా పిచ్ తయారు చేయాలని ఎవరికీ చెప్పమని, అసలు పిచ్ గురించి చర్చించం అని రోహిత్ పేర్కొన్నాడు. మ్యాచ్‌కు రెండు రోజుల ముందే వేదిక వద్దకు వెళ్తామని, ఆ తక్కువ వ్యవధిలో తాము చేసేదేముంటుంది? అని ప్రశ్నించాడు. భారత్ టర్నింగ్ పిచ్‌ల సాయంతో విజయాలు సాధిస్తుందనే కామెంట్లు వచ్చిన నేపథ్యంలో ఇలా రోహిత్ స్పందించాడు. జ్‌కోట్ టెస్టులో ఇంగ్లండ్‌ను 434 పరుగుల భారీ తేడాతో భారత్ ఓడించిన సంగతి తెలిసిందే. నాలుగో రోజు మూడో సెషన్‌లో బంతి బాగా టర్న్ అవ్వడంతో భారత స్పిన్నర్లు చెలరేగారు. రవీంద్ర జడేజా ఐదు వికెట్లు తీయగా.. కుల్దీప్ యాదవ్ 2, ఆర్ అశ్విన్ 1 వికెట్ తీశారు. భారత్ టర్నింగ్ పిచ్‌ల సాయంతో విజయాలు సాధిస్తుందనే కామెంట్ల నేపథ్యంలో రోహిత్ శర్మ మాట్లాడుతూ%ూ% 'టర్నింగ్ పిచ్‌లపై ఇప్పటికే మేం చాలా మ్యాచ్‌లు గెలిచాం. ఇలాంటి ట్రాక్‌లపై మాత్రమే కాదు మిగతా పిచ్‌ల పైనా మేం బాగా ఆడుతాము. భవిష్యత్తుల్లోనూ మంచి ఫలితాలు సాధిస్తాం. పలానా (టర్నింగ్) పిచ్ తయారు చేయాలని ఎవరికీ చెప్పం. మ్యాచ్‌కు రెండు రోజుల ముందే వేదిక వద్దకు వెళ్తాం. అంత తక్కువ వ్యవధిలో మేం చేసేదేముంటుంది?. పిచ్‌ను ఎలా తయారు చేయాలనేది క్యూరేటర్ ఇష్టం. ఎలాంటి మైదానంలో అయినా గెలవగల సత్తా టీమిండియాకు ఉంది. దక్షిణాఫ్రికాలోని కేప్‌టౌన్‌లో మేం అద్భుత విజయం సాధించాం. ఆ పిచ్ ఎలా ఉంటుందో చెప్పాల్సిన అవసరం లేదు' అని అన్నాడు. 'ఇంగ్లండ్‌తో జరిగిన మూడు టెస్టుల్లో భిన్న సవాళ్లు ఎదుర్కొన్నాం. హైదరాబాద్ పిచ్ మందకొడిగా ఉంది. స్పిన్ అయినా బంతి చాలా స్లోగా వచ్చింది. వైజాగ్‌లో మ్యాచ్ సాగే కొద్దీ పిచ్ నెమ్మదించింది. రాజ్‌కోట్‌లో నాలుగో రోజు బంతి టర్న్ అయింది. భారత్‌లో ఇలాంటి పరిస్థితులు సాధారణం. విదేశాల్లోనూ ఇలాంటి పిచ్‌లు ఉంటే.. అక్కడా మేం నాణ్యమైన ప్రదర్శన చేస్తాం. మూడో టెస్టులో మా ఆటగాళ్లు బాగా ఆడారు.

# 675 పరుగుల భారీ విజయంతో ప్రపంచ రికార్డ్

రాజ్‌కోట్‌లోని నిరంజన్ షా క్రికెట్ స్టేడియంలో ఇంగ్లండ్‌తో జరిగిన మూడో టెస్టు మ్యాచ్‌లో టీమిండియా 434 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది . తొలి ఇన్నింగ్స్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 445 పరుగులు చేయగా, ఇంగ్లండ్ 319 పరుగులకు ఆలౌటైంది. రెండో ఇన్నింగ్స్‌లో భారత జట్టు 4 వికెట్ల నష్టానికి 430 పరుగులు చేసి డిక్లేర్ చేసింది. మొత్తంగా 557 పరుగుల విజయలక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ మొదలుపెట్టిన ఇంగ్లండ్ జట్టు 122 పరుగులకే ఆలౌటైంది. దీంతో టీమిండియా 434 పరుగుల తేడాతో విజయం సాధించి ప్రత్యేక రికార్డును లిఖించింది. అంటే టెస్టు క్రికెట్‌లో భారత జట్టు సాధించిన గొప్ప విజయం ఇదే. దీనికి ముందు, 2021లో న్యూజిలాండ్‌పై టీమిండియా 372 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఇప్పుడు 434 పరుగుల భారీ విజయంతో టీమిండియా పాత రికార్డును చెరిపేసింది.




### భారీ విజయాలు హిస్టరీ..

ఇంగ్లండ్ టెస్టు క్రికెట్ చరిత్రలో అతిపెద్ద విజయాన్ని నమోదు చేసి ప్రపంచ రికార్డును సొంతం చేసుకుంది. 1928లో ఇంగ్లండ్ 675 పరుగుల తేడాతో ఆస్ట్రేలియాను ఓడించి ఈ రికార్డును లిఖించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 521 పరుగులకు ఆలౌటైంది. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆస్ట్రేలియా 122 పరుగులకే ఆలౌటైంది. దీంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్ జట్టు 8 వికెట్ల నష్టానికి 342 పరుగులు చేసి డిక్లేర్ చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో 399 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్‌లో 742 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా జట్టు కేవలం 66 పరుగులకే ఆలౌటైంది. దీని ద్వారా ఇంగ్లండ్ జట్టు 675 పరుగుల తేడాతో విజయం సాధించి కొత్త చరిత్రను లిఖించింది. 96 ఏళ్ల క్రితం నమోదైన ఈ 675 పరుగుల ప్రపంచ రికార్డు అలాగే మిగిలిపోయింది.

### టెస్టు క్రికెట్‌లో అతిపెద్ద విజయాలు:

ఇంగ్లండ్: ఆస్ట్రేలియాపై 675 పరుగుల తేడాతో ఘన విజయం
ఆస్ట్రేలియా: ఇంగ్లండ్‌పై 562 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది
బంగ్లాదేశ్: ఆఫ్ఘనిస్థాన్‌పై 546 పరుగుల విజయం
ఆస్ట్రేలియా: దక్షిణాఫ్రికాపై 530 పరుగుల విజయం
దక్షిణాఫ్రికా: ఆస్ట్రేలియాపై 492 పరుగుల భారీ విజయం
ఆస్ట్రేలియా: పాకిస్థాన్‌పై 491 పరుగుల తేడాతో భారీ విజయం
శ్రీలంక: బంగ్లాదేశ్‌పై 465 పరుగుల తేడాతో విజయం.
ఇంగ్లండ్‌పై భారత్ 434 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.

# 31 సిక్సర్లతో ఊహకందని ఊచకోత.!

ఐపీఎల్ 2024 టోర్నీ ప్రారంభం కాకముందే.. ముంబై ఇండియన్స్ గట్టి రీ-సౌండ్ విక్టరీ సాధించింది. దుబాయ్ వేదికగా జరిగిన అంతర్జాతీయ టీ20 లీగ్ టైటిల్ విజేతగా నిలిచింది. ఫైనల్స్‌లో దుబాయ్ క్యాపిటల్స్‌ను 45 పరుగుల తేడాతో ఓడించింది. ముంబై జట్టు కెప్టెన్ నికోలస్ పూరన్ ఫైనల్‌లో తుఫాన్ ఇన్నింగ్స్ ఆడి.. ఆ జట్టుకు ట్రోఫీని అందించడంలో కీలక పాత్ర పోషించాడు. ఫిబ్రవరి 17న ముంబై ఇండియన్స్ ఎమిరేట్స్, దుబాయ్ క్యాపిటల్స్ మధ్య ఫైనల్ మ్యాచ్ దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా జరిగింది. ఈ మ్యాచ్‌లో తొలుత ఎంఐ బ్యాటింగ్‌కు దిగి.. నిర్ణీత 20 ఓవర్లలో భారీ స్కోర్ సాధించింది. దుబాయ్ క్యాపిటల్స్ ముందు భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. ముంబై జట్టు ఓపెనర్లు వసీం(43), కుశల్ పెరేరా(38) వేగంగా పరుగులు రాబట్టగా.. వన్‌డౌన్‌లో దిగిన ఆంద్రీ ఫ్లెచర్(53), కెప్టెన్ పూరన్(57) మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడటంతో ఆ జట్టు భారీ స్కోర్ సాధించగలిగింది. ముంబై ఇండియన్స్ కెప్టెన్ నికోలస్ పూరన్ 27 బంతులు ఎదుర్కొని అజేయంగా 57 పరుగులు చేశాడు. ఈ సమయంలో, అతడి స్ట్రైక్ రేట్ 211గా ఉంది. ఈ ఇన్నింగ్స్‌లో పూరన్ 2 ఫోర్లు, 6 సిక్సర్లు బాదేశాడు. ఫైనల్‌లో దుబాయ్ క్యాపిటల్స్‌కు 209 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది ముంబై ఎమిరేట్స్. అయితే 20 ఓవర్లు ముగిసేసరికి దుబాయ్ జట్టు 7 వికెట్లకు 163 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఫలితంగా ఈ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ ఎమిరేట్స్ ఘన విజయం సాధించింది. దుబాయ్ జట్టులో టామ్ బంటన్(35), కెప్టెన్ బిల్లింగ్స్(40) మాత్రమే చెప్పుకోదగ్గ స్కోర్లు చేయగలిగారు. మిగతా బ్యాటర్లు వెనువెంటనే పెవిలియన్ చేరారు. కాగా, ఐపీఎల్‌లో 2022లో నికోలస్ పూరన్ సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. ఆ జట్టు రూ. 10 కోట్లు పెట్టి పూరన్‌ను కొనుగోలు చేయగా.. పేలవ ఫామ్ కారణంగా గతేడాది వేలంలో %ూ=ు% జట్టు అతడ్ని వదులుకుంది. ఇక ఐపీఎల్ 2023లో పూరన్ లక్నో సూపర్ జెయింట్స్ తరపున అద్భుత ఆటతీరు కనబరిచాడు.



## మేం అయోమయానికి గురయ్యాం: బెన్ స్టోక్స్

రాజ్‌కోట్ వేదికగా జరిగిన మూడో టెస్టు మ్యాచ్‌లో 'అంపైర్స్ కాల్' వల్ల తాము నష్టపోయాం అని ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ తెలిపాడు. హాక్‌ఐ టెక్నాలజీ ఇంకా మెరుగైతే బాగుంటుందనిపించిందని, అంపైర్స్ కాల్ గురించి ఎవరినీ బ్లేమ్ చేయడం లేదన్నాడు. డీఆర్‌ఎస్‌పై మరింత చర్చ జరగాల్సిన అవసరం ఉందని స్టోక్స్ సూచించాడు. ఆదివారం ముగిసిన మూడో టెస్టు మ్యాచ్‌లో ఇంగ్లండ్ 434 పరుగుల భారీ తేడాతో టీమిండియా చేతిలో ఓడిపోయింది. మ్యాచ్ అనంతరం బెన్ స్టోక్స్ మాట్లాడుతూ అంపైర్స్ కాల్‌పై అసంతృప్తి వ్యక్తం చేశాడు. 'జాక్ క్రాలే డీఆర్‌ఎస్‌ను ఓసారి గమనిస్తే బంతి వికెట్ల పైనుంచి వెళ్తున్నట్లు ఉంది. అంపైర్స్ కాల్ కాబట్టి అతడు పెవిలియన్‌కు చేరాడు. బంతి స్టంప్స్‌ను తాకినట్టే లేదు. మేం అయోమయానికి గురయ్యాం. దీనిపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. హాక్‌ఐ టెక్నాలజీ ఇంకా మెరుగైతే బాగుంటుందని నాకనిపించింది. అయితే దీని గురించి ఎవరినీ బ్లేమ్ చేయడం లేదు. మేం మూడుసార్లు అంపైర్స్ కాల్ వల్ల నష్టపోయాం. అంపైర్స్ కాల్ సరైందా? కాదా? అనేది పక్కన పెడితే మేం మాత్రం వికెట్లు కోల్పోయాం' అని బెన్ స్టోక్స్ అన్నాడు.

## కేఎల్ రాహుల్ జట్టులోకి వస్తే ఎవరిపై వేటు?



రాజ్‌కోట్ వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన మూడో టెస్టులో టీమిండియా ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో భారత్ 2-1తో ఆధిక్యంలో ఉంది. ఫిబ్రవరి 23 నుంచి భారత్, ఇంగ్లండ్ మధ్య రాంచీ వేదికగా నాలుగో టెస్టు ఆరంభం కానుంది. రెండు వరుస విజయాలు సాదించిన భారత్.. రాంచీలో కూడా గెలిచి సిరీస్ సొంతం చేసుకోవాలని చూస్తోంది. అయితే టీమిండియా కూర్పులో భారీ మార్పులు జరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా రజత్ పటీదార్‌పై వేటు పడే అవకాశం ఉంది. మొదటి టెస్టులో గాయపడిన స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్.. ఫిట్‌నెస్ కారణంగా మూడో టెస్టుకు దూరమయ్యాడు. బీసీసీఐ వైద్య బృందం గ్రీన్ సిగ్నల్ ఇస్తే.. రాహుల్ రాంచీ టెస్ట్ మ్యాచ్‌లో ఆడుతాడు. దాంతో గత రెండు టెస్టుల్లోనూ విఫలమైన రజత్ పటీదార్‌పై వేటు పడుతుంది. ఎందుకంటే పటీదార్ రెండు టెస్టుల్లో కలిపి 46 పరుగులు మాత్రమే చేశాడు. మూడో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో 10 బంతులు ఎదుర్కొన్న అతడు పేలవ షాట్ ఆడి పరుగుల ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరాడు. యువ ఆటగాళ్లు యశస్వి జైస్వాల్ (డబుల్ సెంచరీ), సర్ఫరాజ్ ఖాన్ (హాఫ్ సెంచరీ)లు అద్భుతంగా ఆడిన ఇదే పిచ్‌పై పటీదార్ ఇబ్బంది పడటం గమనార్హం. ఇంగ్లండ్‌తో సిరీస్‌లో రెండు డబుల్ సెంచరీలు చేసిన యశస్వి జైస్వాల్ రాంచీ టెస్టుకు దూరమయ్యే అవకాశం ఉంది. మూడో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో సెంచరీ బాదాక వెన్ను నొప్పితో మైదానం వీడిన అతడు.. తర్వాతి రోజు వచ్చి డబుల్ సెంచరీ చేశాడు. అయితే నాలుగో ఇన్నింగ్స్ ఫీల్డింగ్ సమయంలో జైస్వాల్ అసౌకర్యంగా కనిపించాడు. వెన్ను పట్టుకుని పనిపించాడు. దీంతో అతనికి విశ్రాంతినిచ్చి.. చివరి టెస్టుకల్లా ఫిట్‌గా ఉంచేలా మేనేజ్‌మెంట్ ప్రయత్నాల చేస్తోందని తెలుస్తోంది.




PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com